


www.jananinadam.com

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

## జిల్లా వారిగా విలేకర్లు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న **జననినాదం** తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను.

సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460

సంపుటి: 1 సంచిక: 277 | Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad. | మంగళవారం 06-05- 2025 | పేజీలు : 8 | వెల : రూ.2.00



## ట్రంప్ సంచలన ప్రకటన..

### విదేశీ సినిమాలపై 100 శాతం టారిఫ్‌లు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సుంకాల విషయంలో ఇప్పటికే అనేక దేశాలు అసంతృప్తితో ఉన్నాయి. ఇదే సమయం లో తాజాగా రెండు సంచలన ప్రకటనలు చేశారు. ఈ క్రమంలో మొదటిది విదేశాల్లో నిర్మించిన అన్ని సినిమాలపై 100 శాతం సుంకం విధించడం, రెండోది 60 ఏళ్లకు పైగా మూతపడి ఉన్న కాలిఫోర్నియాలోని ఆల్కాట్రాజ్ జైలును పునఃప్రారంభించి, విస్తరించడం. ఈ రెండు నిర్ణయాల గురించి ట్రంప్ ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫాం ద్వారా పోస్ట్ చేసి వెల్లడించారు.






## తెలంగాణ రోడ్ల అభివృద్ధికి..

# కట్టుబడి ఉన్నా

- రోడ్డు కనెక్టివిటీతోనే రాష్ట్రభివృద్ధి సాధ్యం
- రూ.3,900 కోట్ల విలువైన పనులకు ప్రారంభం
- నీటి సంరక్షణ పథకాలతో రైతులకు మేలు
- ఈ దశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి
- కాగజ్‌నరగ్ వేదికగా కేంద్రమంత్రినితిన్ గడ్కరీ



## గాజాలో దాడల కంటే..
### ఆకలిక తట్టుకోలేక చనిపోతున్నవారే ఎక్కువ



గాజా : గాజాపై ఇజ్రాయిల్ సైన్యం వరుస దాడులకు పాల్పడుతూనే ఉంది. ఈ దాడుల వల్ల ఇప్పటికే వేలాది మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. తాజాగా ఇజ్రాయిల్ సైన్యం జరిపిన దాడుల వల్ల 40 మంది పాలస్తీని యన్లు మృతి చెందారు. 125 మంది గాయాలపాలయ్యా రని గాజా ఆరోగ్య మంత్రత్వశాఖ తెలిపింది. కాగా, ఇజ్రాయిల్ సైన్యం దాడుల వల్ల మరణించినవారు కొం దరైతే.. ఆకలికి తట్టుకోలేక మరెంతో మంది చనిపో తున్నారని మీడియా వెల్లడించింది. ప్రస్తుతం దాదావు ఐదు సంవత్సరాలలోపు చిన్నారులు సుమారు 3,500 మంది చిన్నారులు మృత్యువుకు చేరువలో ఉన్నారు. మరోవైపు ఆహార సరఫరాని ఇజ్రాయిల్ సైన్యం అడ్డుకోవడం వల్ల 290,000ల మంది చనిపోవడానికి సిద్దంగా ఉన్నారని గాజా మీడియా తెలిపింది.



2వ పేజీలో...

## ఎన్నికల సమయంలోనే
# రాజకీయాలు

### కేంద్ర,రాష్ట్రాలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి
### రాజీవ్ రహదారిని మంచిర్యాల వరకు పొడగించాలి
### కాగజ్ నగర్ సభలో కేంద్రమంత్రి బండి సంజయ్

కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, మే5:ఎన్నికల సమయంలోనేరాజకీయాలు ఉంటా యని... అభివృద్ధి విషయంలో కాదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రాలఅభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రధాని మోదీ నమ్ముతారని అన్నారు. కేంద్రం, రాష్ట్రం కలిసి అభివృద్ధిలో ముందుకు సాగితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గత పదేళ్లలో తెలంగాణలో హైవేల విస్తీర్ణం 5,100 కి.మీ.కు చేరుకుందని ఆయన అన్నారు. మంత్రి కోమటిరెడ్డి బోళ మంత్రి..మనసులో ఏమి ఉంచుకోడు.. ఉన్నది ఉన్నట్లు మాట్లాడుతారని..

హైదరాబాద్,మే5 : కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్టీసీని నిర్వీర్యం చేశారని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా ఒక్క బస్సు కొనుగోలు చేయలేదని ,ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో సీసీఎస్, పీఎఫ్ పైసలు వాడుకున్నారని విమర్శించారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసి గాడితో పడుతున్న సమయంలో ఆర్టీసీ సమ్మె ప్రతిపాదన సరికాదని అన్నారు. సోమవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ని ఆర్టీసీ సంఘాల నేతలు కలిశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసిన వారిలో ఆర్టీసీ జేఏసీ చైర్మన్ టీఎంయూ జనరల్ సెక్రెటరీ అశ్వద్ధామరెడ్డి, ఎన్ఎంయూ జనరల్ సెక్రెటరీ నరేందర్, కార్మిక సంఘ్ జనరల్ సెక్రెటరీ ఎర్ర స్వామి కుమార్ , ఎస్టీఎంయూ జనరల్ సెక్రెటరీ పున్న హరికృష్ణ, తదితరులు ఉన్నారు. ఆర్టీసీ సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి ఆర్టీసీ సంఘాల నేతలు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.



2వ పేజీలో...

## ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గాడిలో
# పడుతోంది

- ఉద్యోగాల నియమకాలు..కొత్త బస్సుల కొనుగోళ్ల చేశాం
- అనేక బకాయిలను కూడా చెల్లించి మేలు చేశాం
- ఇప్పుడు సమ్మెతో మళ్లీ వెనకపడేయవద్దు
- ఆర్టీసీ కార్మిక సంఘాలకు మంత్రి పొన్నం సూచన




2వ పేజీలో...

## కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు
# రోడ్డు కనెక్టివిటీ

### హైవేల విస్తరణ వల్ల రోడ్డు ప్రమదాలు తగ్గాయి
### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, మే5 : కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీనే లక్ష్యమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో రూ. 3,694.4 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు జరిగాయని, హైవేల విస్తరణ వల్ల రోడ్డు ప్రమదాలు తగ్గాయని.. సమయం తగ్గిందని అన్నారు.తెలంగాణలో హైవేల నిర్మాణ పనులకు...కేంద్రం రూ. 1.25 లక్షల కోట్లు-కేటాయించిందని తెలిపారు. క రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. హైవేల విస్తీర్ణం 5 వేల కిలోమీటర్లు దాటిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గడ్కరీతో కలసి ఆయన కాగజ్‌నగర్ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాటల్‌ఆడుతూ.. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీ-ని పెంచడం మోదీ సర్కార్ లక్ష్యమని అన్నారు. తెలంగాణలో జాతీయ రహదారుల విస్తీర్ణం 5వేల కి.మీ దాటిందని చెప్పారు.



## కాన్పూర్‌లో భారీ
# అగ్నిప్రమాదం..

### ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు సజీవ దహనం

కాన్పూర్: ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఆదివారం రాత్రి కాన్పూర్‌లోని చమన్ గంజ్ ప్రాంతంలో ఉన్న ఓ నాలుగు అంతస్తుల భవనంలో మంటలు చెలరేగాయి. దీంతో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు సజీవ దహనమయ్యారు. బిల్డింగ్‌లోని మొదటి అంతస్తుల్లో పుట్‌వేర్ మాన్యుఫ్యాక్చరింగ్ యూని ట్ ఉన్నది. మిగిలిన రెండు అంతస్తుల్లో ఓ కుటుంబం నివసిస్తున్నది. ఆదివారం రాత్రి ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. 12 ఫైరింజన్లతో తీవ్రంగా శ్రమించి మంటలను అదుపు చేశారు. మూడో అంతస్తుతో రెండు మృతదేహాలు లభ్యమ య్యాయని ఏసీపీ తేజ్ బహదూర్ సింగ్ చెప్పారు. పిల్లల బెడ్ రూమ్ లు నాలుగో అంతస్తులో ఉన్నాయని, సోమవారం తెల్లవారు జామున 3 గంటలకు ఎడీఆర్ఎఫ్ సిబ్బంది వారిని రక్షించారని తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారిని చికిత్స కోసం దవాఖానకు తరలించా మని చెప్పారు. అయితే పూర్తిగా కాలిపోవడంతో వారు కూడా మరణించారని చెప్పారు. మృతులను డానిష్ (45) అతని భార్య నజ్మీ సాబాగా గుర్తించామన్నారు. అతని ముగ్గురు పిల్లలు కూడా మరణి చారని వెల్లడించారు. మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయని, ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.




2వ పేజీలో...

## నస్పూర్ ఎస్ఐకి పోలీస్ రియల్ హీరో అవార్డ్ !

# తెలంగాణ రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా



కుమ్రంభీమ్ ఆసిఫాబాద్,మే5 : తెలంగాణలో రోడ్ల అభివృద్ధి బాధ్యత తనదని..అయితే నీటి సంరోణ ద్వారా భవిష్యత్ తరాలకు మనం నీటి నిల్వలు అందించాల్సి ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బాధ్యతను స్వీకరించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంత్రి గడ్కరీ కోరారు. విదర్భ ప్రాంతంలో నీటి నిల్వల ప్రాజెక్టులు చేపట్టి విజయం సాధించామని అన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో సభావేదికపై నుంచి జాతీయ రహదారులను ఆయన ప్రారంభించారు. రూ.3,900 కోట్ల విలువైన పనులను మొదలుపెట్టి మాట్లాడారు.ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు-చేసిన బహిరంగ సభా వేదిక పైనుంచే 7 జాతీయరహదారులు ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని, భూమికోసం, భుక్తి కోసం.. జిల్లా ప్రజలు ఎన్నో పోరాటాలు చేశారని, ఆదిలాబాద్ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిందని, ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలని, తనకు 13 డాక్టరేట్లు ఉన్నాయని.. తాను ఇంజనీరును కానని, అయినా 13 డాక్టరేట్లు ఉన్నాయని నితిన్ గడ్కరీ చెప్పారు. ఇక్కడి ప్రజల సమస్యలు అర్థం చేసుకునే

మొదటిపేజీ తరువాయి...

రోజు వచ్చిందని అన్నారు. పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని, రోడ్లు బాగున్న దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని అన్నారు. భద్రాద్రి, బాసర, మేడారం ఆధ్యాత్మిక క్షేత్రాలు హైవేతో అనుసంధానం చేస్తామని చెప్పారు. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మిస్తామన్నారు. నాగపుర్ నుంచి విజయవాడ కారిడార్ నిర్మాణాన్ని చేపట్టినట్లు- తెలిపారు. జగిత్యాల- కరీంనగర్ హైవే విస్తరణ వేగవంతం చేస్తామని, వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులే దేశాభివృద్ధి అని అన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని చెప్పారు. రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ సందర్భంగా అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది అని కొనియాడారు. రాష్ట్రాల మధ్య అనుసంధానం పెంచేందుకు కీలకమైన ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. రోడ్డు కనెక్టివిటీలో భాగంగా క్లిష్టమైన వంతెనలు, సొరంగ మార్గాలు నిర్మిస్తున్నాం. జోజిలా పాస్ టన్నెల్ వంటి నిర్మాణాలను చేపట్టాం. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించనున్నాం. నాగ్‌పుర్ నుంచి విజయవాడ కారిడార్ చేపట్టాం. తెలంగాణ-మహారాష్ట్ర మధ్య రోడ్డు కనెక్టివిటీ మరింత పెరగనుంది. భద్రాచలం, బాసర, మేడారం వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తాం. జగిత్యాల-కరీంనగర్ హైవే విస్తరణ పనులను త్వరలోనే చేపడతాం. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టాం. అంబర్‌పేట్‌లో నిర్మించిన పైవంతెనను ఇవాళే ప్రారంభించు కోనున్నాం. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ వాహనాలకు బదులుగా విద్యుత్ వాహనాలు ఇంకా పెరగాలి. వీటితో రవాణా ఖర్చు బాగా తగ్గుతుందని నితిన్ గడ్కరీ తెలిపారు. స్మార్ట్ సీటీలు కాదు...స్మార్ట్ విలేజ్‌లను తీర్చి దిద్దుతున్నామని చెప్పారు. వచ్చే నాలుగేళ్లలో తెలంగాణలో రెండులక్షల కోట్లు ఖర్చు చేస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీ కోసం రాబోయే రోజుల్లో లక్ష కోట్లు- ఖర్చు చేస్తామని చెప్పారు. గడ్చిరోలీ జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. రైతులు ఆత్మహత్యచేసుకున్న విదర్భలో తాము పనిచేశామని చెప్పారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలన్నారు. వెనుకబడిన జిల్లాలో అభివృద్ధి కోసం మేం పనిచేస్తున్నాం. అమృత్ సరోవర్ పేరుతో నీటి నిల్వలు పెంచుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే మేం నీటి నిల్వలు పెంచేందుకు సిద్ధం. తెలంగాణలో కూడా అలా నీటి సరస్సులను గుర్తిస్తే వేంఅభివృద్ధి చేస్తాం అనిగడ్కరీ హామీఇచ్చారు. మీ సమస్యల ను అర్థం చేసుకునే అవకాశం వచ్చింది. రోడ్డు బాగుంటేనే అమెరికా ధనిక దేశం అయింది. తెలంగాణలో కూడా రోడ్లు బాగుంటేనే ధనిక రాష్ట్రం అవుతుందన్నారు. నీరు, ఇంధనం, రవాణా, కమ్యునికేషన్, ఏఐతో ఏ ప్రదేశమైనా అభివృద్ధి జరుగుతోంది. .శ్రీనగర్, జమ్మూలో36 టన్నెల్స్ నిర్మిస్తున్నాం. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం, ఆర్‌ఎస్‌ఎస్ లో ఉన్నప్పుడు ఆదివాసీలతో కలిసి పనిచేశాం. యువకులకు ఉద్యోగాలు, రైతులకు మద్దతు ధర దక్కాలి. జగిత్యాల వరంగల్ హైవేకు రూ.1000 కోట్లు- కేటాయించాం అని నితిన్ గడ్కరీ అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, బండి సంజయ్, కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, ఎంపీ గోడం నగేశ్, వంశీ, ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, పాల్వాయి హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోంది



మొదటిపేజీ తరువాయి...

ఆర్టీసీ సమస్యలపై ఉద్యోగులు ఎప్పుడైనా తనను కలవవచ్చని.. వారికి తానేప్పుడు అందుబాటులోనే ఉంటానని స్పష్టం చేశారు. ఆర్టీసీ సమస్యలు పరిష్కరించడానికి తాను, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నామని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల కోసం తమ కార్యాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం , ప్రయాణికుల సౌకర్యం ఈ మూడింటికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని..సమస్యలు పరిష్కారమవుతున్నాయని చెప్పారు. సమ్మె చేయొద్దని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వంలో ఆర్టీసీ అభివృద్ధి కోసం 16 నెలలుగా ఎన్నో మంచి కార్యక్రమాలు చేశామని.. ఒక్కరినైనా ఇబ్బంది పెట్టలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. టీజీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు 2013 నుంచి చెల్లించాల్సిన బాండ్ రూ.400 కోట్లు చెల్లించామని తెలిపారు. 2017 ప్రకారం పే స్కేల్ 21 శాతం ఇచ్చామని..సంవత్సరానికి రూ.412 కోట్ల భారం తమ ప్రభుత్వంపై పడుతోందని చెప్పారు. పీఎఫ్ ఆర్గనైజేషన్ సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రూ.1039 కోట్లు చెల్లించామని వెల్లడించారు. నెలవారీ పీఎఫ్ కంట్రిబ్యూషన్ జనవరి-2024 నుంచి క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామని తెలిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీఎస్ బకాయిలు ఉద్యోగులకు రూ. 345 కోట్లు- చెల్లించామని అన్నారు. 1500 మందిని కారుణ్య నియామకాల కింద విధుల్లోకి తీసుకున్నామని వివరించారు. తమ ప్రభుత్వం టీజీఎస్ ఆర్టీసీలో 3038 మంది ఉద్యోగులను నియమించనుందని చెప్పారు. కొత్త బస్సులు కొనుగోలు చేశామని, తార్నాక ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీగా మార్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆర్టీసి కార్మికులు సమ్మెకు పిలుపునివ్వడంతో స్పందించిన మంత్రి పొన్నం.. సమ్మె చేయొద్దని, చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఆర్టీసి సమస్యలను ఎప్పుడైనా ప్రభుత్వం దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. సమస్యలు వినడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు. ఆర్టీసి పరిరక్షణ, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పొన్నం తెలిపారు.కాగా, తెలంగాణ వ్యాప్తంగా మే 7 నుండి ఆర్టీసి కార్మికుల నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఆర్టీసి పరిరక్షణ, విలీన పక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ.. మే 6 అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు బంద్ కానున్నట్లు కార్మికులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరిపేందుకు ప్రయత్నిస్తోంది.

# ఎన్నికల సమయంలోనే రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి...

కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మహారాష్ట్ర బార్డర్ లో నేషనల్ హైవేకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్. రూ. 3526 కోట్లతో 95 కిలోమీటర్ల మేర ఫోర్ లైన్స్ నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. ఆదిలాబాద్ అనగానే వెనుబడిన అనే అపోహ ఉండేది కానీ.. ఆదిలాబాద్ లో రోడ్లను అభివృద్ధి చేశామన్నారు. అయితే ఆదిలాబాద్‌ను వెనకబడేశారని అన్నారు. గత పాలకులకు ఈ జిల్లాను పట్టించుకోలేదని అన్నారు. తెలంగాణ రాకముందు 2500కి.మీ రహదారులు హైవే ఉండేది. బీజేపీ అధికారంలోకి వచ్చాక 5100 కి.మీ నేషనల్ హైవేలు నిర్మించాం. దేశంలోని జాతీయరహదారుల కోసం లక్షా 20 వేల కోట్లు- కేటాయించాం. తెలంగాణకు కేంద్రం రూ. 12 లక్షల కోట్లు కేటాయించింది. రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలి. అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం విశ్వ గురువు అవుతుంది. రాష్ట్ర అభివృద్ధి కోసంకృషి చేసేందుకు కేంద్రం సిద్ధం. హైదరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే రహదారులు సరిగా లేవు. రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా నిర్మించేందుకు కేంద్రం రెడీగా ఉంది. రాజీవ్ రహదారి నిర్మించిన కాంట్రాక్టర్ సమస్యను పరిష్కరించాలి. రాజీవ్ రహదారిని మంచిర్యాల వరకు పొడించాలని కోమటిరెడ్డిని కోరారు. నితిన్ గడ్కరీ ఎవరు ఏది అడిగినా ఇస్తారని బండి సంజయ్ అన్నారు.

## కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రోడ్డు కనెక్టివిటీ

మొదటిపేజీ తరువాయి...

జాతీయ రహదారుల విస్తరణ వల్ల రోడ్డు ప్రమాదాలు, ప్రయాణ సమయం భారీగా తగ్గాయి. రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కేంద్రం అంకితభావంతో పనిచేస్తోంది. దేశవ్యాప్తంగా 7 -టెక్స్-టైల్ పార్కులు మంజూరు చేస్తే తెలంగాణకు కూడా ఒకటి దక్కింది. రూ.6,330 కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి పరిశ్రమను పునరుద్ధరించుకున్నాం. ఇచ్చిన హామీ ప్రకారం నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు మంజూరు చేశాం. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్‌పోర్టు ప్రారంభించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. దేశంలో 80 కోట్ల మంది పేదలకు ఉచితంగా రేషన్ బియ్యాన్ని మోదీ ప్రభుత్వం అందజేస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు.

## నస్పూర్ ఎస్‌ఐకి పోలీస్ రియల్ హీరో అవార్డ్ !

మొదటిపేజీ తరువాయి...

మంచిర్యాల జిల్లా , నస్పూర్ : హైదరాబాదులోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచిర్యాల జిల్లా నస్పూర్ ఎస్సై ఉపేందర్ కు తెలంగాణ పోలీస్ రియల్ హీరో అవార్డును అందజేశారు. ప్రాణాలను పణంగా పెట్టి నేరస్థుడిని పట్టుకోవడంలో ఆయన చేసిన సేవలకు గాను మంచిర్యాల జిల్లా నస్పూర్‌కు ఎస్‌ఐ ఉపేందర్‌కు ఉత్తమ అవార్డును ప్రదానం చేశారు. ఉపేందర్ టాస్క్ ఫోర్స్ లో ఎస్ ఐగా పనిచేస్తున్న సమయంలో.. గంజాయి కేసులో నిందితుడు ఎస్ ఆర్ ఎస్ పి కాలువలోకి దూకి పారిపోయాడు. అయితే, ఎస్‌ఐ ఉపేందర్ తన ప్రాణాలను పణంగా పెట్టి కాలువలోకి దూకి నిందితుడిని పట్టుకున్నాడు. ఈ నేపథ్యంలో ఉపేందర్ ధైర్యసాహసాలకు గాను పోలీస్ రియల్ హీరో అవార్డు లభించింది. విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టిన ఎస్‌ఐని డీజీపీ జితేందర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి పోలీసు అధికారుల వల్లే తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యుత్తమ పోలీసులుగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్


## సమయ్ రైనా సహా పలువురు కమెడియన్‌లకు సుప్రీంకోర్టు సమన్స్.. ఎందుకంటే..!



ఢిల్లీ,: సమయ్ రైనా తోపాటు మరో నలుగురు కమెడియన్‌లకు సుప్రీంకోర్టు సమన్‌లు జారీచేసింది. దివ్యాంగులను కించపర్చేలా వ్యాఖ్యలు చేసినందుకు వారికి సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు ఇచ్చింది. కోర్టు ముందు స్వయంగా హాజరై ఆ అనుచిత వ్యాఖ్యలకు వివరణ ఇవ్వాలని ఆదేశించింది. వ్యక్తిగతంగా హాజరుకాకపోతే తీవ్రమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. దివ్యాంగులను కించపర్చేలా ఉన్న డిజిటల్ మీడియా ప్రసారాలకు అడ్డుకట్ట వేయాలని, దివ్యాంగుల హక్కులు, గౌరవానికి భంగం కలుగకుండా మార్గదర్శకాలు జారీ చేయాలని కోరుతూ క్యూర్ %ఎూహీూ% ఫౌండేషన్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ప్రతివాదులైన ఐదుగురు కమెడియన్స్‌కు సమన్‌లు జారీచేసింది. సమయ్ రైనాతో పాటు నోటీసులు అందుకున్న కమెడియన్‌లు నలుగురిలో విపుల్ గోయెల్, బాలరాజ్ పరంజీత్ సింగ్ ఘూయ్, సోనాలీ థాకర్ అకా సోనాలీ ఆదిత్య దేశాయ్, నిషాంత్ జగదీశ్ తన్వర్ ఉన్నారు. వీరంతా కోర్టు ముందు వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. లేదంటే కఠిన పరిణామాలు ఉంటాయని హెచ్చరిక చేసింది.

# ట్రంప్ సంచలన ప్రకటన..

మొదటిపేజీ తరువాయి...



అమెరికా చలనచిత్ర పరిశ్రమ వేగంగా క్షీణిస్తోంది. ఇతర దేశాలు మన నిర్మాతలు, స్టూడియోలను తమ వైపు ఆకర్షించడానికి అనేక రకాల ప్రోత్సాహకాలను అందిస్తున్నాయి. హాలీవుడ్‌తో పాటు అమెరికాలోని ఇతర ప్రాంతాలు దెబ్బతింటున్నాయి. ఇది ఇతర దేశాల సమన్వయ కుట్ర, జాతీయ భద్రతకు ముప్పు, అంతేకాదు విదేశీ ప్రచారం కూడా అని ట్రంప్ ఆరోపించారు. ఈ సమస్యను ఎదుర్కొవ డానికి, విదేశాల్లో నిర్మించిన అన్ని చలనచిత్రాలపై 100 శాతం సుంకం విధించే ప్రక్రియను వాణిజ్య శాఖ, యూఎస్ ట్రేడ్ రిప్రజెం టేటివ్‌లు తక్షణమే ప్రారంభించాలని ఆయన ఆదేశించారు.

ప్రభావం ఉంటుందా..: ఈ నిర్ణయం ద్వారా దేశీయ చలనచిత్ర నిర్మాణాన్ని ప్రోత్సహించడం, హాలీవుడ్‌ను బలోపేతం చేయడం ఆయన లక్ష్యంగా కనిపిస్తోంది. ఈ ప్రకటన అమెరికా చలనచిత్ర పరిశ్రమలో పెద్ద చర్చను రేకెత్తించింది. ఓ వైపు సుంకం విదేశీ చలనచిత్రాల ధరలనుపెంచి, అమెరికా మార్కెట్‌లోవాటిపోటీ తత్వాన్ని తగ్గిస్తుందని అంటున్నారు అక్కడి వర్గాలు. దీనివల్ల స్థానిక నిర్మాతలు, స్టూడియోలు ప్రయోజనం పొందవచ్చు. కానీ అంతర్జాతీయ సినిమా లకు ఈ సుంకం వల్ల టికెట్ ధరలు పెరగవచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే అమెరికా స్టూడియోలు విదేశాల్లో తక్కువ ఖర్చుతో నిర్మించే అవకాశం కోల్పోవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

చలనచిత్ర సుంకం ప్రకటనతో పాటు, ట్రంప్ మరో సంచలన నిర్ణయాన్ని వెల్లడించారు. కాలిఫోర్నియాలోని ఆల్కాట్రాజ్ ద్వీపంలో ఉన్న, 1963 నుంచి మూతపడి ఉన్న ఆల్కాట్రాజ్ జైలును పునఃప్రారంభించి, విస్తరించాలని ఆయన ఆదేశించారు. ఈ జైలు ఒకప్పుడు అమెరికాలో అత్యంత భద్రమైన జైలుగా పేరుగాంచింది. దీనిని తిరిగి తెరవడం ద్వారా అమెరికా అత్యంత క్రూరమైన, హింసాత్మక నేరస్థులను ఇక్కడ ఉంచాలని భావిస్తోంది. గతంలో మన దేశం గంభీరంగా ఉన్నప్పుడు అత్యంత ప్రమాదకరమైన నేరస్థులను జైలులో ఉంచి, వారిని ఎవరికీ హాని చేయకుండా దూరంగా ఉంచేవాళ్లమని గుర్తు చేశారు ట్రంప్.

# తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మంత్రి నాదెండ్ల

### ఉమ్మడి కృష్ణా జిల్లాలో భారీగా నష్టం

### అకాల వర్షంతో అన్నదాతల ఆందోళన



విజయవాడ,మే5 : అకాల వర్షాలకు కల్లాలలో తడిసిపోయిన ధాన్యాన్ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ పరిశీలించారు. సోమవారం ఆయన పెద్దాపురం మండలం జే తిమ్మాపురం గ్రామంలో రెవెన్యూ, వ్యవసాయ, సహకార శాఖాధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కల్లాలలో తడిసిపోయిన ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ వరి కోతలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అకాల వర్షాల వల్ల జరిగిన నష్టం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన అకాల వర్షాల గురించి, కల్లాలలో తడిసిపోయిన ధాన్యం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్ , కుడా చైర్మన్ తుమ్మల బాబు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ఎం నాయక్, వ్యవసాయ శాఖ జే డి ఎన్ విజయ్ కుమార్, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇదిలావుంటే అకాల వర్షాలు ఏపీలోని పలు ప్రాంతాల్లో చేతికి వచ్చిన పంటను ధ్వంసం చేశాయి.. ఈదురుగాలులతో మొదలైన వర్షం.. గంటన్నరపాటు బీభత్సం సృష్టించింది..ఆదివారం కురిసిన అకాల వర్షం.. ఉమ్మడి కృష్ణా జిల్లాలో పంటలకు పట్టిన పూట పగిలినట్టయ్యింది. చేతికి వచ్చే పరిస్థితిలో ఉన్న పంటలు ఒక్కసారిగా వానకు గురై రైతుల కలలను కరిగింపజేశాయి. మొక్కజొన్న, మామిడి, వరి పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయి. పంటలను ఎండబెట్టి మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధంగా ఉన్న రైతుల ఆశలపై వర్షం నీళ్లు చల్లింది. కల్లంలో కాట వేసిన ధాన్యాన్ని అధికారులు ఇప్పటివరకు తీసుకోకపోవడంతో, ఆ ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ఇప్పటికే నష్టపోయిన రైతులకు ఇప్పుడు తడిసిన ధాన్యాన్ని మరోచోటికి తరలించే ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు, కూలీల వ్యయాలు కూడా భారంగా మారాయి. ఇప్పటి వరకూ ఒక్క అధికారి కూడా వచ్చి మా పరిస్థితి చూడలేదు.. మా దయనీయం ఆయన పరిస్థితిని చూసి ప్రభుత్వం మమల్ని ఆదుకోవాలి అని రైతులు వేడుకుంటున్నారు..వర్షాలు కురుస్తాయన్న సమాచారం ముందస్తుగానే ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని స్థానిక నేతలు అంటున్నారు. కళ్లాల్లో, పొలాల్లో రైతులవద్దనున్న ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో తీవ్ర నిర్లక్ష్యం కనబరిచింది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు సహా పలు చోట్ల ప్రభుత్వం ధాన్యాన్ని సరిగ్గా సేకరించడంలేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు అకాల వర్షాలవల్ల మరింతగా నష్టపోతున్నారు. యంత్రాంగం మొత్తం నిస్తేజంలో ఉంది. పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో అధికార పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలి. రైతులకు బాసటగా నిలవాలి. రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల సూచించారు.



## విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుంది

**పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గడ్డం వంశీకృష్ణ**



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి05:** రాష్ట్రంలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఇటీవల విడుదలైన ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియట్ ఫలితాలలో మైనార్టీ సంక్షేమ శాఖ పరిధిలోని పాఠశాలలు, కళాశాలలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి లతో కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పేద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ అన్ని రకాలుగా కృషి చేస్తుందని తెలిపారు. మంచిర్యాల బాలికల జూనియర్ కళాశాల నుండి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎ. లిఖిత, షేక్ సీద్రాకొహిన్, ద్వితీయ సంవత్సరంలో బి. సాత్విక, ఎండి. అజార్ఫ్, బెల్లంపల్లి బాలికల జూనియర్ కళాశాల నుండి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మహెక్ నజ్నిన్, ద్వితీయ సంవత్సరంలో జునైర సాబా, నిదాఫిర్దోస్, చెన్నూర్ బాలుర జూనియర్ కళాశాల నుండి ప్రథమ సంవత్సరంలో ఎన్. అభిరామ్, ఓ.సిద్ధు, ద్వితీయ సంవత్సరంలో బి. వరుణ్ తేజ, ఎండి. అమన్ లు ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. ఎస్.ఎస్.సి.లో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ పరిధిలోని బెల్లంపల్లి బాలికల పాఠశాల నుండి డి. అక్షయ, సుహైర్య, మంచిర్యాల బాలికల పాఠశాల నుండి ఆర్.వైష్ణవి, డి. రిషిత, ఎస్.వైశాలి, చెన్నూర్ బాలుర పాఠశాల నుండి ఎండి. సమీర్, ఎండి.ఫిరోజ్, ఎస్.రాంసూరి లు ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. విద్యా రంగంలో జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గోన్నారు.

## టాస్క్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ

**పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గడ్డం వంశీకృష్ణ**

**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి05:** తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ డిపార్ట్మెంట్ (టాస్క్) ద్వారా ఉపాధి సామర్థ్యాన్ని పెంచే నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన టాస్క్ శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు మాట్లాడుతూ 30 రోజుల పాటు అర్హత గల యువతకు పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలను అందించి వారి ఉపాధి అవకాశాలను పెంపొందించడం జరుగుతుందని





తెలిపారు. శిక్షణ మొదటి విడతలో ఎంపికైన 40 మంది నిరుద్యోగ యువతకు శిక్షణలో భాగంగా సి, సిం, జావా, పైథాన్, ఆప్టిట్యూడ్ రీజనింగ్ (ఎ,ఆర్), ఇంటర్వ్యూ నైపుణ్యాలలో శిక్షణ అందించడం జరుగుతుందని, అభ్యర్థుల వయస్సు 18-30 సంవ ల మధ్య ఉండాలని, డిగ్రీ, డిప్లొమా, బి.టెక్ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమం అనంతరం నైపుణ్యత గల అభ్యర్థులకు ఉపాధి అవకాశానికి సహాయం అందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికఅష్ణ, టాస్క్ ప్రతినిధి సాయికృష్ణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## మూగజీవాల దాహార్తిని తీర్చుతున్న ఏకలవ్య ఫౌండేషన్

**ఫౌండేషన్ ఆధ్వర్యంలో నీటి తొట్టెల ఏర్పాటు**



నీటితోటినే దాహార్తిని తీర్చుతున్నమూగజీవాలకు

**జననినాదం,సిర్పూర్(యు)05:** మండలంలోని మారుముల గ్రామాలకు చెందిన మూగజీవాలకు దాహార్తిని తీర్చుతున్న ఏకలవ్య ఫౌండేషన్ సభ్యులు ఆదర్శంగా నిలుస్తున్నారు. అసలే వేసవికాలం కావడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. ఒర్రె, వాగులలోని నీరు ఇంకిపోతుంది. దీంతో మేతకు వెళ్ళిన మూగజీవాలకు తాగునీటి కొరత తీవ్రంగా ఏర్పడుతుంది. ఎత్తయిన ప్రాంతం కావడంతో వేసవిలో నీటి వనరుల కొరత తీవ్రంగా ఏర్పడుతుంది. ప్రతి ఏడాది మూగజీవాలు ఏప్రిల్, మే రెండు మాసాల్లో పశువులు దాహార్తిని తీర్చుకోలేక ఇబ్బందులు పడుతున్నాయి. పరిస్థితిని గమనించిన ఏకలవ్య ఫౌండేషన్ చైర్మన్ టీ, వెంకటరావు ఆర్థిక సహాయం తో కంచంపల్లి గ్రామం లో నీటితోటినే ఏర్పాటు చేశారు. నిర్మించిన పశువుల నీటితొట్టి ద్వారా ప్రతి రోజూ 220 పశువులు, వాటి యొక్క దాహార్తి నీ తీర్చుకుంటున్నాయి. లింగాపూర్ మండలంలోని కంచన్ పల్లి గ్రామపంచాయతీలో 2నీటితొట్టి ,గున్నూర్ (కె) గ్రామంలో 1నీటి తొట్టెలను ఏర్పాటు చేశారు. దీంతో మూగజీవాల దాహార్తిని తీర్చి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆ మూగజీవాల తాగు నీటి కోసం నేటి తొట్టెల నిర్మాణం చేపడుతుండడంతో మండలంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బిఆర్ఎస్ పదేండ్ల పాలనలో అంతా అవినీతిమయం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిత్తారి సాగర్**



**జననినాదం,తిర్యాణి 05:** బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో తిర్యాణి మండలాన్ని అంతా అవినీతిమయం చేశారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిత్తార సాగర్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పదేండ్ల పాలనలో మండలానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాలేదని, బస్సు వెళ్లని ప్రాంతాలకు కూడా బస్ షెల్టర్ వేశారని ప్రజా ధనాన్ని సొమ్ము చేసుకున్నారని, దళిత బంధు స్కీం ద్వారా పదిమందిని ఎంపిక చేసి మండలంలోని మిగిలిన దళితులందరిని మోసం చేసింది బిఆర్ఎస్ పార్టీ కాదా అని ధ్వజమెత్తారు. డి ఎం ఎఫ్ టి నిధులను దుర్వినియోగం చేసి మండలాన్ని అభివృద్ధి చేయకుండా పార్టీ నాయకులు సొమ్ము చేసుకున్నారన్నారు. మండల ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఇంద్రమ్మ ఇండ్లపై మాట్లాడే అర్హత బిఆర్ఎస్ నాయకులకు లేదని హెచ్చరించారు. రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు ఇల్లు ఉండాలని స్వద్దుదేశంతో ఈ మహత్తర కార్యక్రమని రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రారంభించారని మండలంలోఅర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత మా కాంగ్రెస్ పార్టీకి దేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మేడిశెట్టి శంకర్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పడిగెల అమర్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ బక్కెనపల్లి సాయికిరణ్, మాజీ సర్పంచ్ కుర్సెంగ బాధిరావు, బుద్దే విజయ్, చిన్నయ్య, సైదం లచ్చన్న, ఎలగతి వెంకటేశం పులి కొమురయ్య, విజయ్, నవీన్, రమేష్, గట్టయ్య, తదితర కార్యకర్తలు పాల్గోన్నారు.

## రాష్ట్ర మంత్రులకు స్వాగతం పలుకుతూ పుష్పగుచ్చాలు అందించినజిల్లా కలెక్టర్

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి05: జిల్లాలోని కాగజ్ నగర్ ఎక్స్ రోడ్డు వద్ద 3 వేల 900 కోట్ల రూపాయల వ్యయంతో మంచిర్యాల నుండి వాంకిడి మండలం గోయగాం గ్రామ సరిహద్దు వరకు నిర్మించిన 4 వరుసల జాతీయ రహదారి ప్రారంభోత్సవానికి జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ-శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లను జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్ లతో కలిసి స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్, రోడ్డు భవనాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## ఎమ్మెల్యేకు ఉద్యోగుల వినతి



**జననినాదం,బెల్లంపల్లి 05:** తెలంగాణ ఉద్యోగుల, గెజిటెడ్ ఆఫీసర్స్, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్స్ జాయింట్ ఆక్షన్ రాష్ట్ర కమిటీ(టిజీఈజేఏసి) పిలుపు మేరకు సోమవారం ఉద్యోగులు బెల్లంపల్లి ఎమ్మెల్యే సభ్యుడు గడ్డం వినోద్ ను కలిసి సమస్యలు విన్నవించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి ప్రభుత్వ ఉద్యోగులు సమస్యలను వివరించారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి ఉద్యోగుల సమస్యల పరిషాకారానికి తమవంతుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఉద్యోగుల కుంటుంబలకు చేయుతను అందించాలని విజ్ఞప్తి 57 సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్బంగా శాసనసభ సభ్యుడు గడ్డం వినోద్ ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికెళ్లి సమస్యల పరిషాకారానికి కృషి చేస్తానని ఉద్యోగులకి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వినతి పత్రం ఇచ్చిన వారిలో టీజీఈ జేఏసీ జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, సెక్రటరీ జనరల్ వనజా రెడ్డి, రాష్ట్ర సెక్రెటరీ పొన్నం మల్లయ్య, డిప్యూటి సెక్రెటరీ జనరల్ భూముల రామ్ మోహన్, కో-చైర్మన్ శ్రిపతి బాపూరావు చక్రపాణి, రవి, చెన్న కేశవులు, రసుధాకర్ గోపాల్, వెంకటేశం సంఘ సభ్యులు పాల్గోన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-మంథని డిపోలో ఆర్టీసీ సమ్మె పోస్టర్ ఆవిష్కరణ**



మంథని ప్రతినిధి, మే 05: ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్టీసీ ఉద్యోగుల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. మే 7వ తేదిన జరుగబోయే ఆర్టీసీ సమ్మె సన్నాహకల్లో భాగంగా సోమవారం మంథని డిపోలో "సమ్మె కు సిద్ధం" పోస్టర్ ను ఆర్టీసీ కార్మిక సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంథని డిపోలో ఆర్టీసీ కార్మికులు సమావేశమై ఆర్టీసీ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నీ ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. మంథని డిపో ఆర్టీసీ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గా వెంగళ దాసు ఐలయ్య, జేఏసీ కన్వీనర్ గా కార్కా కొండల్ రెడ్డి (కేకే రెడ్డి), కో కన్వీనర్లు గా ఎస్ సదయ్య, కృష్ణ, జనార్ధన్, ఖుతుబుద్దీన్, కేఅర్ రావు, అబ్బ, శివదర్శన్, యం పోచయ్య, జేడీ నాయక్. ఇంతియాజ్ బేగం, జేఏసీ కో చైర్మన్ గా ఎడ్ల రమేష్, జేఏసీ కోశాధికారి, మీడియా కన్వీనర్ గా ఎండి మునీర్, జేఏసీ ప్రచార కార్యదర్శులుగా కే రాజు, విజేందర్, ఎస్ రాజయ్య, బి గోపాల్, పి కుమార్ లను ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ వెంగళ దాసు ఐలయ్య, జేఏసీ కన్వీనర్ కేకే రెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్టీసీ ఉద్యోగుల జేఏసీ నాయకులు ఆర్టీసీ ఎండికి పలు డిమాండ్లతో కూడిన నోటీసులు అందజేశారని వెంటనే మా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆర్టీసీని ప్రభుత్వంలో వెంటనే విలీనం చేసుకోవాలని, వెంటనే పి ఆర్ సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏడవ తేదీ నుండి సమ్మెకు పోతామని హెచ్చరించారు.

## గార్డియన్ స్కూల్ లో 50% ఫీజు రాయితీతో అడ్మిషన్లు ప్రారంభం...!

**- ప్రైవేటు ఇంగ్లీష్ విద్యను పేద విద్యార్థులకు అందించడమే ముఖ్య ఉద్దేశం**




జమ్మికుంట మే 5: ప్రస్తుత పరిస్థితులలో ప్రవేటు పాఠశాలలు అధిక ఫీజుల దోపిడీ లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి క్రమంలో. జమ్మికుంట కొత్తపల్లిలోని సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గార్డియన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ తో పేద మధ్యతరగతి పిల్లలకి నాణ్యమైన ఇంగ్లీష్ విద్యను అందిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్, తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేదవాడు ప్రైవేట్ పాఠశాలలో చదవాలనేటువంటి కోరికను నెరవేర్చుటకు గార్డియన్ స్కూల్ నీ స్థాపించామని ఇట్టి సదవకాశాన్ని జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు తమ పిల్లలను గార్డియన్ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని అడ్మిషన్ల కోసం పాఠశాల కార్యాలయ ఫోన్ నెంబర్ (8121266344) గల నెంబర్ కు సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అంకుష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు...

## భూభారతి పైలట్ ప్రాజెక్టుగా తెట్టేకుంట గ్రామం

నల్గోండ: నల్గొండ జిల్లా నకిరేకల్ మండలం తాటికల్ గ్రామ అవాస గ్రామమైన తేట్టేకుంట భూ భారతి చట్టం 2025 ని పురస్కరించుకొని జిల్లా లోనినకిరేకల్ మండలమును పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేయడం జరిగినది. ఇందులో భాగంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించుటకు షెడ్యూలు ను రెండు టీమ్ లు గా ఏర్పాటు చేయనైనది తెట్టెకుంట గ్రామంలో , తహసీల్దార్ నాయబ్ తహశీల్దార్ లు , గిర్దావర్లు, సర్వేయర్లు మరియు రెవెన్యూ సిబ్బంది అందరూ హాజరైనారు......

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అధికార పార్టీ చేతివాటం

**జననినాదం,తిర్యాణి 05:** పూర్తిగా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాకుండా వారి పార్టీకి సంబంధించినటువంటి కార్యకర్తలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి వారిని గుర్తిస్తున్నారు నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుంటే ఆందోళన చేపడుతామని తిర్యాణి బీజేపీ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక విషయంలో అధికార పార్టీ నాయకులు అండదండలతో అధికారులే ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నట్టు కనబడుతుందని తెలిపారు. ఒక్కొక్క గ్రామపంచాయతీ లిస్టు చూస్తుంటే అర్హులు కాకుండా అనర్హుల పేర్లే ఎక్కువ దర్శనమిస్తున్నాయని మండిపడ్డారు. ఎకరాలకు ఎకరాలు భూమి ఉండి, రైతు బంధు, ప్రభుత్వ పథకాలు తీసుకుంటున్న వారిని కూడా ఎంపిక చేసి అర్హులకు అన్యాయం చేశారని తెలిపారు. ఎప్పుడు గ్రామ సభలు నిర్వహించి ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేశారో అధికారులు చెప్పాల్సిన అవసరం ఉందని, గ్రామసభలు నిర్వహించకుండానే ప్రత్యేక అధికారి, తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్, పర్యవేక్షణ లేకుండానే ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరిగిందని దీనిపై కలెక్టర్కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**బీజేపీ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్**



# నష్టపోయిన మామిడి తోటల్ని సందర్శించిన ఎమ్మెల్యే

**జననినాదం,బెల్లంపల్లి 05:** మంచిర్యాల జిల్లా నెన్నల మండలంలో గాలివాన బీభత్సానికి నష్టపోయిన మామిడి తోటలు, రైతు కుటుంబాలను సోమవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సందర్శించారు. నెన్నెల మండలంలో ఇటీవల ఈదురు గాలుతో కురిసినకాల అకాల వర్షాలకు నేలమట్టమైన ఇండ్లను, నష్టపోయిన మామిడి తోటలని చూశారు. ఈదురు గాలులు భారీ వర్షానికి నెన్నెల మండలం ఆవడం, గంగారం, చిత్తాపూర్ గ్రామాలలోని మామిడి తోటలు గృహాలు నష్టపోయాయి. ముందుగా ఎమ్మెల్యే నెలమట్టమైన మామిడి తోటలను సందర్శించారు. నేలమట్టమైన గృహదారులు, రైతులను పరామర్శించారు. నష్టపోయిన ఇళ్లకు, రైతుల పంట నష్టానికి పరిహారం ఇచ్చేందుకు కృషి చేస్తానన్నారు. అందుకోసం పూర్తి నివేదికను తయారు చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పంట నష్టపోయిన రైతులు గృహాలను కోల్పోయిన బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. నెన్నెల మాజీ ఉప సర్పంచ్ పుప్పాల అంజన్న తల్లి పుప్పాల తారక్క ఇంట్లో నిద్రిస్తుండగా ఇటీవలే కురిసిన వడగండ్లవాన వల్ల ఇంటి పైకప్పు కూలి గాయపడింది. ఆమె కూడా పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ, రెవెన్యూ అధికారులు ఉన్నారు.



# మూగజీవాల దాహార్తిని తీర్చుతున్న ఏకలవ్య ఫౌండేషన్

## ఫౌండేషన్ ఆధ్వర్యంలో నీటి తొట్లెల ఏర్పాటు




నీటితోటినే దాహార్తిని తీర్చుతున్నమూగజీవాలకు

**జననినాదం,సిర్పూర్(యు)05:** మండలంలోని మారుముల గ్రామాలకు చెందిన మూగజీవాలకు దాహార్తిని తీర్చుతున్న ఏకలవ్య ఫౌండేషన్ సభ్యులు ఆదర్శంగా నిలుస్తున్నారు. అసలే వేసవికాలం కావడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. ఒర్రె, వాగులలోని నీరు ఇంకిపోతుంది. దీంతో మేతకు వెళ్ళిన మూగజీవాలకు తాగునీటి కొరత తీవ్రంగా ఏర్పడుతుంది. ఎత్తయిన ప్రాంతం కావడంతో వేసవిలో నీటి వనరుల కొరత తీవ్రంగా ఏర్పడుతుంది. ప్రతి ఏడాది మూగజీవాలు ఏప్రిల్, మే రెండు మాసాల్లో పశువులు దాహార్తిని తీర్చుకోలేక ఇబ్బందులు పడుతున్నాయి. పరిస్థితిని గమనించిన ఏకలవ్య ఫౌండేషన్ చైర్మన్ టీ, వెంకటరావు ఆర్థిక సహాయం తో కంచంపల్లి గ్రామం లో నీటితోటినే ఏర్పాటు చేశారు.నిర్మించిన పశువుల నీటితొట్టి ద్వారా ప్రతి రోజూ 220 పశువులు, వాటి యొక్క దాహార్తి నీ తీర్చుకుంటున్నాయి.లింగాపూర్ మండలంలోని కంచన్ పల్లి గ్రామపంచాయతీలో2నీటితొట్టి ,గున్నూర్ (కె) గ్రామంలో 1నీటి తొట్టెలను ఏర్పాటు చేశారు. దీంతో మూగజీవాల దాహార్తిని తీర్చి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆ మూగజీవాల తాగు నీటి కోసం నేటి తొట్టెల నిర్మాణం చేపడుతుండడంతో మండలంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి05:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. భీమారం మండల కేంద్రానికి సందనవేని అజయ్ మండలంలోని ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమిస్తుందని, ఈ విషయమై తగు చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామానికి చెందిన కునరపు చంద్రమొగిలి తనకు గ్రామ శివారులో ఉన్న భూమిని ఇతరులు అక్రమంగా ఆక్రమించారని, ఈ విషయమై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణంలోని సమీకృత కూరగాయల మార్కెట్లోని షట్టర్ల లబ్దిదారులు తాము వ్యాపారం చేసుకునే స్థలాన్ని అప్పగించినప్పుడు తమకు షట్టర్లు ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ మేరకు వ్యాపారము చేసుకునే వరుసలో రూములు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం గుడిపేటకు చెందిన ఎగ్గె ప్రవీణ్ గ్రామ శివారులో తమకు చెందిన భూమిని బంధువులు తమకు తెలియకుండా విక్రయించారని, ఈ లావాదేవీని రద్దు చేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మండల కేంద్రానికి చెందిన చిందం లలిత తాను మీ-సేవ ఏర్పాటుకు అర్హత కలిగి ఉన్నానని, అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సి.పి.ఐ.(ఎం) న్యూడెమొక్రసీ ప్రతినిధులు తమ దరఖాస్తులో లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల చెరువుకు సంబంధించి ఎఫ్.టి.ఎల్.బఫర్ జోన్లను నిర్ణయించి చెరువు కబ్జా కాకండా కాపాడాలని కోరారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన రామగిరి అరుణ తాను గత సంవత్సరాలుగా కిరాయి ఇంట్లో నివసిస్తున్నానని,తన భర్త మరణించారని, నిరుపేద అయిన తనకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల పరిశీలన

## 138 మంది దరఖాసుదారుల హాజరు

**జననినాదం,జైనూర్,మే05:** రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తుదారుల పరిశీలన సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం:11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు అధికారులు పరిశీలించారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ పథకం కింద ఆన్లైన్ నందు దరఖాస్తు చేసుకున్న గ్రామపంచాయతీ చింతకర్ర, అడ్డేసార, ఆశపల్లి,రామునాయక్ తాండ పానపటార్ పంచాయతీలకు చెందిన దరఖాస్తుదారులు పాల్గన్నారు. ఆయా పంచాయతీలకు చెందిన 182 మంది దరఖాస్తుదారులు ఉండగా 138 మంది దరఖాస్తులు దారులు హాజరుకాగా 44 మంది దరఖాస్తుదారులు అయినట్లు అధికారులు తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మండల రాజీవ్ యువ వికాసం కమిటీ సభ్యులు, జై నూర్ మండల ప్రత్యేక అధికారిజాదవ్ గుణవంత్ రావ్, జైనూర్ ఎంపీడీవో యస్. సుధాకర్, ఎంపీ ఓ మోహన్, సూపర్డెంట్ శ్రీనివాస్, ఉద్యోగులు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

సిర్పూర్ (యు) మే05: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని రుణాల మంజూరు కోసం రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా దరఖాస్తులు చేసుకున్న వారి దరఖాస్తుల పరిశీలన, ఎంపిక కై సోమవారం సిర్పూర్ (యు)ఎంపీడీవో కార్యాలయంలో పరిశీలన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మొదటి రోజు భూర్నూర్, రాఘాపూర్, కోహినూర్ (బి) మహాగావ్ పంచాయతీలకు చెందిన దరఖాస్తు చేసుకున్న వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ యు బ్యాంక్ మేనేజర్ శైలేష్, రాజేందర్, ఏపీఎం వెంకట్ రెడ్డి, అధికారులు మొగిలి, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులు వ్యవసాయంకు అనుసంధానం చెయ్యాలి



కొడిమ్యాల,మే 5: పేద కూలీలకు, అణగారిన వర్గాలకు, చేతి నైపుణ్యం లేని వారికి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం రూపొందించారు. ఈ గ్రామీణ ఉపాధి హామీ పనులను వ్యవసాయం కు అనుసందించాలి. మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకాన్ని 2005లో కూలీలకొరకు రూపొందించింది. కాని పనులు సరిగా లేక పోవడంతో అక్కడక్కడా అరకొర వసతులతో పనులు చేస్తూ గుట్టలను చూసుకొని పనులు చేస్తున్నారు. దీనితో కూలీలకు సరైన వేతన చెల్లింపులు జరుగడం లేదు. అదే వ్యవసాయానికి అనుసంధానం చేసి మండలంలో ఎంతమంది కూలీలు ఉన్నారో లెక్కతీసి వారిని గ్రూపులుగా చేసి ఏ రైతుకు ఎంతమంది కూలీలు అవసరమున్నారో చెపితే అరైతు తో కూలీలను అప్పజెప్పి పంపియ్యాలి దీనికి రైతును కూడ బాధ్యత ఉండేలా భాగస్వామ్యం చేసి వారినుండి ధరఖాస్తు స్వీకరించాలి. దీనితో రైతు కు పూర్తి పనిదినాలు కల్పించవచ్చు. ఇప్పటి కె ఉపాధి హామీ పథకం నీరు కారిపోతుంది. కూలీలకు పనులు లేక అక్కడక్కడా తవ్వుతూ క్యూబిక్ మీటర్లు లెక్కచేసి డబ్బులు తీసుకుంటున్నారు. పనులు రికార్డులకే పరిమితమవుతు న్నాయి. 100రోజుల పని దినాలనుండి 150రోజుల పని దినాలకు పెంచాలని కూలీలనుండి డిమాండ్ పెరుగుతుంది. గతంలో 180వరకు వేతనం ఉంటే కూలీలకు 120వేతనం అందుతుండేది. ఇప్పుడు 307రూపాయలు వస్తే కూలీలకు 280అందుతుంది. ఉపాధి కూలీలకు పని నిదినాలు పెంచి 400రూపాయలు వేతనం ఇయ్యాలని డిమాండ్ కూలిలనుండి పెరుగుతుంది.

# ప్రజావాణిలో అక్రమ కట్టడాల పై పిర్యాదు



జగిత్యాల: జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం యందు ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో పలువురు సమస్యల పరిష్కారం కోసం పిర్యాదులు చేశారు. జగిత్యాల గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని లింగం చెరువు నుండి చింతకుంట చెరువు కు వచ్చే నీటి కాలువ ను కబ్జా చేసి కొంతమంది అక్రమార్కులు అక్రమ నిర్మాణాలు చేపట్టడం తో లోతట్టు ప్రాంతంలో ఉన్న నివాసాలకు నీరు వస్తుందని. అదేవిదంగా చెరువులోనికి నీరు రాకపోవడం వల్ల నీటి మట్టం తగ్గి చేపలు చనిపోతే తమ జీవనోపాదికి ఇబ్బందులు ఎదురవుతాయని గంగపుత్ర సంఘం సభ్యులు పిర్యాదు చేయగా. ఎస్ కేఎన్ఆర్ డిగ్రీ కాలేజ్ ఎదురుగా బైపాస్ రోడ్డు సమీపంలోని సర్వేనెంబర్ 453/ఇ గల లేఔట్ ఉన్న ప్లాట్లు తీసుకుని ఒక ఇల్లు కూడా నిర్మించినప్పటికి లేఅవుట్ కు విరుద్ధంగా రోడ్డుపై గోడ నిర్మించి తమ రాకపోకలకు ఇబ్బందిగా మారిన అక్రమ గోడ నిర్మాణాన్ని తొలగించాలని మరో ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను తొలగించాలని పిర్యాదులలో పోర్కొన్నామని బాధితులు తెలిపారు.

# పోలవరం ప్రాజెక్టు లో అంతర్జాతీయ నిపుణుల బృందం పర్యటన

ఏలూరు: పోలవరం ప్రాజెక్టు ను సోమవారం నుంచి అంతర్జాతీయ నిపుణుల బృందం సందర్శించి అక్కడ జరుగుతున్న వివిధ నిర్మాణ పనులను పరిశీలించి జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులకు తగు సూచనలు సలహాలు ఇవ్వనుంది.అంతర్జాతీయ నిపుణులు రిచర్డ్ డొన్నెల్లి, సీన్ హించ్ బెర్జర్, జియన్ఫ్రాన్కో డి సికో, డేవిడ్ బి పాల్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించారు. వీరితో పాటుగా పి పి ఏ సభ్య కార్యదర్శి ఎం రఘురాం, కేంద్ర జలసంఘం అధికారులు, సరబ్జిత్ సింగ్ భక్షి,రాకేష్ తోతేజ, అశ్వనీకుమార్ వర్మ, గౌరవ్ తివారీ, హేమంత్ గౌతమ్, సి ఎస్ ఎం ఆర్ ఎస్ అధికారులు మనీష్ గుప్తా, లలిత్ కుమార్ సోలంకి పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. పోలవరం ప్రాజెక్ట్ సి ఈ కే నరసింహ మూర్తి, ఎం ఈ ఐ ఎల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సతీష్బాబు అంగర పనుల వివరాలను నిపుణుల బృందం, అధికారులకు వివరించారు. నిపుణుల బృందం సభ్యులు డయాఫ్రం వాల్ పనులు, భూమి పటిష్టత జరుగుతున్న తీరు, ఎగువ కాఫర్ డ్యామ్ పటిష్టత పనులు పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతానికి వచ్చిన నిపుణుల బృందం తొలుత జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సమావేశం అయింది.

# జర్నలిస్టుక్రాంతి కుమార్ కు జాతీయ పురస్కారం

**-రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా**
**-మాచవరం సేవా ఫౌండేషన్ తెలుగు సంస్కృతి సాహితి సేవ ట్రస్ట్ నేతృత్వంలో**
**-పలు రంగాల్లో విశేష కృషి చేసిన వారికి**
**అవార్డుల ప్రదానోత్సవం**

జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి05: అంతర్జాతీయ సేవా సంస్థ తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్, మాచవరం సేవా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభలో నిర్వహించిన రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి వేడుకలు ఆద్యంతం వీక్షకులను విశేషంగా అలరించాయి. ఈ వేకడుకల్లో మంచిర్యాల జిల్లాకు చెందిన జర్నలిస్ట్ జాడ క్రాంతి కుమార్ దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆధ్యాత్మిక గురువు దైవాజ్ఞ శర్మ, నవల రచయిత సురపల్లి విజయ, న్యూరాలజిస్ట్ డాక్టర్ ముదిగొండ గోపికృష్ణ, విప్రో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి బంగారు శ్రీనివాస్, అఖిలభారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కౌలే జగన్నాథం లు హాజరుకాగా, యాంకర్ గా మోహన్ గాంధీ వ్యవహరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకర్షించాయి. అనంతరం వివిధ రంగాలకు చెందిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా, మహారాష్ట్ర, పాండిచ్చేరి తదితర రాష్ట్రాలకు చెందిన వారిని వివిధ పురస్కారాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ వేడుకల్లో ఉత్తమ జర్నలిస్టుల విభాగంలో జిల్లాలోని మందమర్రి పట్టణానికి చెందిన జాడ క్రాంతి కుమార్ (టైమ్స్ అఫ్ వార్త) కు జాతీయ అవార్డు -2025ను అందజేసి, ఘనంగా సన్మానించారు. క్రాంతి కుమార్ జాతీయ అవార్డు అందుకున్న సందర్భంగా పలువురు జర్నలిస్టులు, స్నేహితులు, స్థానిక ప్రజలు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా అవార్డు పొందిన జాడ క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. ఈ గౌరవం తనకు మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. ప్రజలకు వాస్తవ పరిస్థితులు అవగతం అయ్యేలా, నిజాలను వెలికి తీసేందుకు, న్యాయంగా సమాచారం ప్రజలకు, అదేవిధంగా ప్రభుత్వానికి అందించేందుకు కృషి చేస్తానన్నారు.ఈ అవార్డుతో జిల్లా జర్నలిస్టులకు దేశ వ్యాప్తంగా మంచి గుర్తింపు లభించినట్లు పలువురు వ్యాఖ్యానించారు. ఈకార్యక్రమంలో అభినృత్య కూచిపూడి కళాశాలకు చెందిన శేర్లి మరియా ఫరాక్, త్రిపుర నృత్య భారతి క్లాసికల్ డాన్స్ అకాడమీ కైరిక నందిని, స్వరవాహిని శిక్షణాలయం చక్రావధామల ప్రసన్నలక్ష్మి, జై భీమ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు ఉమాదేవి, కన్వీనర్ ఇనుముల రాజేశ్వర్ రెడ్డి, హైకోర్టు న్యాయవాది మంజుల మదరం, సోషల్ లిస్ట్ మంజుల పూజారి, సోషల్ వర్కర్ కందన్ జోషి, సినిమా ఆర్టిస్ట్ దోర్నాల హరిబాబు, తెలంగాణ సంస్కృతి సాహిత్య సేవా ట్రస్ట్ సభ్యులు మాచవరం నరసింహ సాయి శ్రీనివాస్, అద్దంకి నాగేశ్వరరావు మాచవరం సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ మాచవరం గౌరీశంకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బట్టు శ్రీనివాస్ రావు లు పాల్గొన్నారు.



# ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

**జనగణన,కులగణనతో వెనుకబడిన అన్ని వర్గాల వారికి న్యాయం**
**జనగణన దేశ అభివృద్ధికి మార్గదర్శం..**
**కులగణన అభివృద్ధి..సమానతను మార్గం..**
**బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్.**



నర్సంపేట మే 5: ప్రధాని నరేంద్ర మోదీ జనగణన తో పాటు కులగణన చేయాలని తలపెట్టిన చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ,సోమవారం వరంగల్ రోడ్ సర్కిల్ లో పట్టణ అధ్యక్షులు గూడుర్ సందీప్ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం దగ్గర నర్సంపేట పట్టణ బీజేపీ నాయకులతో కలిసి మోధి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా విచ్చేసిన వరంగల్ ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ తలపెట్టిన జనగణనతో పాటు కులగణన చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు.జనగణన,కులగణన సామాజికంగా, ఆర్థికంగా,రాజకీయంగా ఎంతో ఉపయోగంగా ఉంటున్ఫన్నారు. 1872 ప్రారంభమైన ఈ కార్యక్రమం జనగణన అనేది ప్రతి 10 ఏళ్లకోసారి 15 సార్లు కొనసాగించారని,చివరిగా 2011 లో చేపట్టగా, కోవిడ్ కారణంగా ఆలస్యం జరిగిందని తెలిపారు.ఈ వివరాలు సేకరించడం ద్వారావెనుకబడిన అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం, రిజర్వేషన్ల విధానం,వనరుల పంపిణీ, విద్యా ,ఉద్యోగం,ఎన్నో ఇతర ప్రయోజనాలు కలుగుతాయన్నారు.కులాల వాస్తవ జనాభా,ఆర్థిక పరిస్థితి, ఏ ప్రదేశాలలో ఉన్నారో తెలుసుకుని, ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయవచ్చున్నారు, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో డేటా సేకరణ చాలా సులువని, జనగణన ఒక దేశం అభివృద్ధికి మార్గదర్శం అని,కులగణన అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనమన్నారు. ఇందులో అందరం భాగస్వాములం కావాలని కోరారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న),జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్,రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్,బిజెపి నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్,సూత్రపు సరిత, ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు,ఠాకూర్ విజయ్ సింగ్,కార్యదర్శులు చేను నరేష్,సామల ప్రవీణ్ కుమార్,సీనియర్ నాయకులు పొనుగోటి రవీంద్ర చారి,దుగ్యాల సమ్మయ్య,ఠాకూర్ శివాంజన్ సింగ్,నూనె రంజిత్, రూరల్ నాయకులు బట్టు మదన్,తాళ్లపల్లి రాము,బూసాని సుదర్శన్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్,శ్రీనివాస్,కార్యదర్శి చిలువేరు అన్వేష్,నర్సంపేట యువ మోర్చా అధ్యక్షులు తప్పెట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం బాగుకోసం నడక శ్రేయస్కరం





**-మెగా హెల్త్ క్యాంపులో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్**

మంథని ప్రతినిధి,మే 05 : ప్రస్తుతం మానవ జీవన శైలిలో వస్తున్న మార్పులు, తగ్గుతున్న శారీరక శ్రమ, ఆహార అలవాట్లు అనేక రుగ్మతలకు దారి తీస్తున్నాయని, ప్రతీ రోజు కనీసం అరగంట నడక ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కారంమని వాకార్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్ అన్నారు. సోమవారం వాకార్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల్లో ఆరోగ్యం పట్ల మరింత చైతన్యం పెరిగిందని, నడక, యోగా, వ్యాయామంపై అత్యధికులు ఆసక్తి చూపుతున్నారని క్రమం తప్పకుండా రోజూ నడిస్తే మధు మేహం వచ్చే అవకాశం తగ్గుతుందన్నారు. అలాగే మధుమేహ ఉన్నా సరే గ్లూకోజు అదుపులో ఉంటుందని, అధిక రక్తపోటు, గుండె, క్యాన్సర్ సమస్యలు తదితర ముప్పును తగ్గిస్తుందని, శరీర బరువును నియం త్రిస్తుందని, మానసిక ఒత్తిడి, నిద్రలేమిని అధిగమించవచ్చునని, జీవ క్రియలను మెరుగుపర్చుతుందని, మెదడుకు ఆక్సిజన్ సరఫరా పెరగడంతో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయని ఆయన తెలిపారు. ఈ శిబిరంలో 120 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దీక్షిత్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ వాకర్స్, జర్నలిస్టులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి నాంపల్లి రమేష్, గౌరవ అధ్యక్షులు రావికంటి మనోహర్, కొమరోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వేల్పుల గట్టయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరి గంధం ఆంజనేయులు, సాంస్కృతిక కార్యదర్శి లక్కాకుల నాగరాజు, గెజిటెడ్ అధికారుల సంఘం సంస్కృతిక కార్యదర్శి రావుల తిరుమల్, సహాయ కార్యదర్శి తాటి సమయ్య గౌడ్, కోశాధికారి సిలివేరి సతీష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కోమురోజు మారుతి బర్ల సంపత్, బాసాని సాగర్, రాజిరెడ్డి హరీష్, దాసరి రాజేశం, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ పట్ల ఉపాధి హామీ కూలీలు అప్రమత్తంగా ఉండాలి..

**హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి...**





జమ్మికుంట మే 5.: వేసవి ఎండల తీవ్రతలకు ఉష్ణగ్రతలు పెరగటం వలన ఉపాధి హామీ కూలీలు మరియు వ్యవసాయ కూలీలు వడ దెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, కావున ఉపాధి హామీ కూలీలు అప్రమతంగా ఉండాలని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ అడిదెల మోహన్ రెడ్డి, అన్నారు. సోమ వారం జమ్మికుంట మండలం లోని పెద్ద వావిలాల గ్రామములోని పెద్ద చెరువు వద్ద పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ పై ఆరోగ్య అవగహన కార్యక్రమాన్నినిర్వహించడం జరిగింది. ఈ అవగా హన కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, మాట్లాడు తూ,ఉపాధి హామీ కూలీలకు మరియు వ్యవసాయ కూలీలకు వడదెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించి చెప్పారు. వడదెబ్బ నివారణకై ప్రజలు, వివిధ రకాల పనులు చేసే కూలీలు, ప్రయాణికులు అందరూ రోజుకి 15 గ్లాసుల మంచి నీళ్ల త్రాగాలని, నీరు, పళ్ళరసాలు, కొబ్బరి నీళ్లు,మజ్జిగ, నిమ్మ రసం మరియు ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, లేత వర్ణం తెలికైనా తెల్లని కాటన్ దుస్తువులు ధరించాలని, ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు మరియు సాయంత్రం 5 గంటల తర్వాత ఎండ లేని సమయం లో పనులు చేసుకోవాలని సూచించారు. పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యంఇచ్చి,శుభ్రంగారెండుపూటలా స్నానంచేయాలని, మాంసం, మందు, మత్తు పదార్తలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఎండ వేడిమికి డిహై డ్రేషన్ కాకుండా ఉండడానికి ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని త్రాగాలని సూచించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలందరికి ఓ ఆర్ ఎస్ పాకెట్స్ ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, ఏఎన్ఎం రమ , ఆశా కార్యకర్త రమ, ఫీల్డ్ అసిస్టెంట్ కిషన్, మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు...

# ప్రజావాణి ఫిర్యాదులు 348

**ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్ మే 05: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు, వినతులు అందాయి. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయితో కలిసి కలెక్టర్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 348 దరఖాస్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డిటిడిఓ పవన్ కుమార్ వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆ చావులకు మీరే సమాధానం చెప్పాలి..

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**



పెద్దపల్లి, : నక్సల్స్ పై నిషేధం విధించిన కాంగ్రెస్ పార్టీయే ఈరోజు నక్సల్స్ తో చర్చలు జరపాలని చెప్పడం ఆ పార్టీ రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. సోమవారం పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ అతిథి గృహంలో మీడియాతో మాట్లాడుతూ.. తుపాకీ చేతపట్టి అమాయకులను చంపుతుంటే సామాజిక కోణంతో చూడాలనడం బాధాకరమన్నారు. తుపాకీ పట్టి చంపేటోళ్లతో చర్చలేందని ప్రశ్నిం చారు. దశాబ్దాలుగా నక్సల్స్ చేసిన హింసతో ఎంతో మంది చనిపో యారని, నెత్తురోడిన ఎన్నో దృశ్యాలను చూసిన ప్రొఫెసర్ హరగోపాల్, వరవరరావు సాధించిందేమిటో చెప్పాలన్నారు. నక్సల్స్ తుపాకీ వీడి లొంగిపోవాల్సిందేనని, జనజీవన స్రవంతిలో కలవాల్సిందేనని ఉద్ఘాటించారు. ఈవిషయంలో హరగోపాల్, వరవరరావుసహా పౌరహక్కుల సంఘం నేతలే నక్సల్స్ కు నచ్చజెప్పాలని సూచించారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం గత 10 ఏళ్లలో తెలంగాణ అభివృద్ది కోసం రూ.12లక్షల కోట్లకు పైగా ఖర్చు చేసిందన్నారు. ఒక్క నేషనల్ హైవేస్ అభివృద్ధి కోసమే 1 లక్షా 25 వేల 485 కోట్ల ఖర్చు చేసినామని, ఇవిగాక రైల్వేల అభివృద్ధికి రూ.32వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. వడ్ల కొనుగోలు కోసమే లక్షనర్న కోట్ల రూపాయల దాకా ఖర్చు చేశామని, మేం ఇంత చేసినా కేంద్రం నయాపైసా ఇయ్యలేదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందన్నారు. కేంద్రం ఖర్చు చేసిన నిధులపై లెక్కా పత్రంతో సహా వివరిస్తామని, చర్చకు రావాలని కోరినా వాళ్లు రావడం లేదన్నారు.

# తెలంగాణలో ఐదురోజులు వానలు..

**ఈ జిల్లాల్లో వడగండ్లు, పిడుగులు పడుతాయని ఐఎండీ హెచ్చరిక..!**



హైదరాబాద్,: తెలంగాణలో ఐదురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే సూచనలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. రాబోయే మూడురోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని చెప్పింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వడగళ్ల వానలు పడే అవకాశాలున్నాయని పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 40–50 కిలోమీటర్ల వేగంతో ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడుతాయని తెలిపింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ని జారీ చేసింది. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో గంటకు 30–40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వచే అవకాశం ఉందని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. మంగళవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలు న్నాయని.. భూపాలపల్లి, ములుగు, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో పిడుగుల వాన కురిసే అవకాశం ఉందని చెప్పింది. బుధవారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, జనగాం, సిద్దిపేట ఉరుములు, పిడుగులు, ఈదుగాలులతో వానలు పడుతాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. అలాగే, గురు, శుక్రవారాల్లోనూ ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలతో పాటు సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి తదితర జిల్లాల్లో వానలు కురుస్తాయని వివరించింది.

# పహల్గామ్ ఉగ్రదాడి మృతుడి భార్యపై ట్రోల్స్.. తీవ్రంగా స్పందించిన మహిళా కమిషన్



ఢిల్లీ,: పహల్గాం ఉగ్రదాడి మృతుడి భార్యను నెట్టింట్లో ట్రోల్ చేస్తున్నారు. దాంతో జాతీయ మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఆమె సైద్ధాంతిక వ్యక్తీకరణను తప్పుపడుతూ ట్రోల్ చేయడం సరికాదని వ్యాఖ్యానించింది. ఆ ట్రోలింగ్‌ను తీవ్రంగా ఖండించింది. మతం పేరు అడిగి మారణహోమం సృష్టించడం దారుణమని పేర్కొంది.ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడిలో నేవీ అధికారి, లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్ కూడా మరణించారు. ఈ నేపథ్యంలో ఒక వర్గం వారిని టార్గెట్ చేసేలా వ్యాఖ్యలు చేయొద్దంటూ ఆయన సతీమణి హిమాన్షి విజ్ఞప్తి చేశారు. ఇది కొందరు నెటిజన్లకు రుచించలేదు. దాంతో ఆమెను విమర్శిస్తూ ట్రోల్ చేయడం మొదలుపెట్టారు. ఆమెను ఉద్దేశించి కామెంట్లు చేయడం ఏమాత్రం తగదని, దీనిపై కేంద్రం స్పందించాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ క్రమంలోనే తాజాగా మహిళా కమిషన్ స్పందించింది. పహల్గాం ఉగ్రదాడితో ఎన్నో కుటుంబాలకు తీరనిలోటు ఏర్పడిందని వ్యాఖ్యానించింది. లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్‌ను కూడా మతం పేరు అడిగి ప్రాణాలు తీశారని విమర్శించింది. ఉగ్రఘటనపై దేశం మొత్తం ఆగ్రహంగా ఉందని, ఈ క్రమంలో హిమాన్షి నర్వాల్ వ్యక్తంచేసిన అభిప్రాయంపై సోషల్ మీడియాలో వస్తోన్న విమర్శలు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని ఆగ్రహించింది. హిమాన్షి వ్యక్తిగత జీవితాన్ని ఉద్దేశించి వ్యాఖ్యలు చేయడం పూర్తిగా ఖండించదగినదని, ఏదైనా కామెంట్ చేసేటప్పుడు మర్యాదగా, రాజ్యాంగ హద్దులకు లోబడి వ్యవహరించాలని వ్యాఖ్యానించింది. జాతీయ మహిళా కమిషన్ ప్రతి మహిళ గౌరవాన్ని కాపాడే దిశగా చర్యలు తీసుకునేందుకు కట్టుబడి ఉందని పేర్కొంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఒక పోస్టు పెట్టింది. కాగా హర్యానాకు చెందిన వినయ్–హిమాన్షి వివాహం ఏప్రిల్ 16న జరిగింది. 19న విందు నిర్వహించారు. అనంతరం భార్యను తీసుకొని జమ్మూకశ్మీర్‌కు హనీమూన్‌కు వెళ్లారు. తొలుత హనీమూన్ కోసం యూరప్ వెళ్లాలని నిర్ణయించుకున్న ఈ నవ జంట.. తమ వీసాలు రిజెక్ట్ కావడంతో జమ్ముకశ్మీర్‌కు వెళ్లింది. ఉగ్రదాడితో ఆమె కలలన్నీ కల్లలయ్యాయి. పెళ్లై వారం కూడా గడవక ముందే భర్తను కోల్పోయింది. అంత్యక్రియల సమయంలో భర్తకు సెల్యూట్ చేస్తూ ఆమె రోదించిన తీరు ప్రతి ఒక్కరిని బాధించింది.

# శ్రీశైలం మల్లన్న హుండీకే కన్నం..!

**జువైనల్ హోమ్‌కు ఇద్దరు మైనర్లు తరలింపు..!**



శ్రీశైలం : భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో దొంగతనానికి పాల్పడిన నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో ఇద్దరు మైనర్లు ఉండగా పోలీసులు వారిని జువైనల్ హోమ్‌కు తరలించారు. సమాచారం మేరకు.. ఈ నెల ఒకటి ఉచిత దర్శనం క్యూలైన్ నుంచి ఆలయంలోకి ప్రవేశించిన ఇద్దరు మైనర్లు గర్భాలయంలో రత్నగర్భ గణపతి వద్ద ఉన్న క్లాత్ హుండీని బ్లేడ్ సహాయంతో కోసి అందులో నుంచి డబ్బులు తీశారు. సీసీ కెమెరాల్లో కనిపించగా.. కంట్రోల్ రూమ్‌లోని సిబ్బందిని అప్రమత్తమై ఓ బాలుడిని పట్టుకున్నారు. మైనర్ బాలుడి వద్ద నుంచి సుమారు రూ.10,150 నగదును స్వాధీనం చేసుకున్నారు. పది రోజుల నుంచి ఇద్దరు మైనర్లు ఉచిత దర్శనం క్యూలైన్ల ద్వారా ఆలయంలోకి వెళ్లి వచ్చినట్లు సమాచారం. అయితే, ఈవో ఆదేశాల మేరకు దేవస్థానం సీఎస్‌వో ఫిర్యాదు మేరకు శ్రీశైలం వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి గోప్యంగా విచారణ జరిపి ఇద్దరు మైనర్లు.. మరో ఇద్దరు మేజర్లపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ఓ మహిళ, ఇద్దరు మైనర్లు ఉన్నారు. మైనర్లను జువైనల్ హోమ్‌కు తరలించారు. దర్జాగా ఆలయంలోకి వచ్చి హుండీ నుంచి డబ్బులు తీస్తున్నా అక్కడున్న సిబ్బంది ఎవరూ గుర్తించకపోవడంపై భక్తులు మండిపడుతున్నారు. ఈ ఘటనకు ఆలయ సీనియర్ అసిస్టెంట్‌ని బాధ్యుడిగా చేస్తూ.. ఆయనను సస్పెండ్ చేసేందుకు ఈవో శ్రీనివాసరావు సిద్ధం చేసినట్లు సమాచారం.

# ప్రకృతి అందించిన ఆరోగ్య ప్రదాయిని మందార..



మందార చెట్లు సహజంగానే మన అందరి ఇళ్లలోనూ ఉంటాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో దాదాపుగా ప్రతి ఇంట్లోనూ మందార మొక్క ఉంటుంది. ఇవి రంగు రంగుల పూలను పూస్తాయి. అయితే ఎరుపు రంగు రకానికి చెందిన ఒంటి రెక్క మందార పువ్వుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఈ పువ్వులను ఎండబెట్టి వాటిని నీటిలో వేసి మరిగించి డికాషన్‌లా తయారు చేసి తాగవచ్చు. అలాగే మందార ఆకులు కూడా ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మందార చెట్టు ఎల్లప్పుడూ పూలను పూస్తూనే ఉంటుంది. దీనికి పెద్దగా పోషణ కూడా అవసరం లేదు. తరచూ కొన్ని నీళ్లను పోస్తే చాలు, చెట్టు చక్కగా పెరుగుతుంది. ఈ చెట్లు మనకు ప్రతి సీజన్‌లోనూ పచ్చగానే కనిపిస్తుంటాయి. మందార పువ్వులను చూడగానే మనస్సుకు ఎంతోఆహ్లాదం కలుగుతుంది. మనస్సుకు ప్రశాంతత లభిస్తుంది.

ఈ చెట్లను కుండీల్లో కూడా పెంచవచ్చు. షుగర్, కొలెస్ట్రాల్ సమస్యలకు..: ఒంటి రెక్క ఎర్ర మందారం పువ్వులలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఆరోగ్యానికి ఈ పువ్వులు ఎంతో మేలు చేస్తాయి. మందారాలనే హైబిస్కస్ అని కూడా ఇంగ్లిష్‌లో పిలుస్తారు. మందార పువ్వులను కొందరు ఇతర పదార్థాలతో కలిపి తింటారు. ఈ పువ్వులను పలు ఔషధాల తయారీలలో, సౌందర్య సాధన ఉత్పత్తులలోనూ వాడుతారు. మనం ఆరోగ్యంగా ఉండేందుకు మందార ఎంతో మేలు చేస్తుందని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. మందార పువ్వులను యునాని మందుల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. ఈ పువ్వులు లేదా ఆకులతో డికాషన్ తయారు చేసి తాగితే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. షుగర్ ఉన్నవారికి ఈ పువ్వులు ఎంతో మేలు చేస్తాయి. రోగ నిరోధక శక్తికి..: మందార పువ్వులలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి.

## ఈ పువ్వుల్లో అడుగడుగునా ఔషధ గుణాలు..

ఇవి రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో రక్తపోటు తగ్గుతుంది. హైబీపీ అదుపులో ఉంటుంది. మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధులు ఉన్నవారు, గొంతు సమస్యలు ఉన్నవారు మందార పువ్వులను ఔషధంగా ఉపయోగించవచ్చు. దీంతో ఆయా వ్యాధుల నుంచి విముక్తి లభిస్తుంది. మందార పువ్వుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. బ్యాక్టీరియా, వైరస్ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ఈ పువ్వుల్లో క్యాల్షియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది ఎముక లను బలంగా మారుస్తుంది. దంతాలు దృఢంగా ఉండేలా చేస్తుంది. గుండె ఆరోగ్యానికి..: మందార పువ్వుల్లో పీచు అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. జీర్ణక్రియ మెరుగు పడేలా చేస్తుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్ధకం ఉన్నవారు ఈ పువ్వులతో తయారు చేసిన టీని తాగితే ఎంతో మేలు జరుగుతుంది. ఆయా సమస్యలు తగ్గిపోతాయి. మందార పువ్వుల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. ఈ పువ్వుల్లో నైట్రోజన్, ఫాస్ఫరస్, టెటరిక్ యాసిడ్, ఆక్సీలిక్ యాసిడ్ ఉంటాయి. ఇవి ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతా యి. మందార పువ్వుల్లో ఉ ండే ఫ్లేవనాయిడ్స్ గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తాయి. మందార పువ్వులతో టీ తయారు చేసి తాగవచ్చు. లేదా ఈ పువ్వులను పొడిగా చేసి మీరు రోజూ తినే పదార్థాలపై చల్లి తినవచ్చు. ఇలా ఏ రకంగా తీసుకున్నా కూడా మందార పువ్వులతో అనేక లాభాలను పొందవచ్చు.

## మిషన్ భగీరథ అధికారులతో కోరుట్ల ఎమ్మెల్యే రివ్యూ మీటింగ్

మొదటిపేజీ తరువాయి...



మెట్ పల్లి మే 5: మిషన్ భగీరథ ప్రగతి పరిస్థితులపై కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పంపును సందర్శించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో మిషన్ భగీరథ పైపులైన్ పనులు, శుద్ధి కేంద్రాల నిర్వహణ, నీటి సరఫరా సమస్యలు, గ్రామాల్లో తాగునీటి అవసరాలు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేల తగిన చర్యలు తీసుకోవాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిం చాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం వేసవి దృష్ట్యా తాగునీటికి ఏలాంటి ఇబ్బందులు రానివద్దని అందుకు తగిన చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఎక్కడైనా లీకేజీ సమస్య ఉన్నచో వెంటనే సరి చేయాల న్నారు. వంద శాతం పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, తద్వార నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి నల్లా ద్వారా మంచి నీటిని అందించాలని అన్నారు. ఏమైనా ఇబ్బంది ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకు రావాలని చెప్పారు. ఎలాంటి సమస్య ఉన్న వెంటనే పరిష్కరి ంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మిషన్ భగీరథలో పనిచేస్తున్న పంప్ ఆపరేటర్స్ కి గత మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో ఎ జి ఎం సందీప్ గారితో మాట్లాడి వెంటనే జీతాలు అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ అధికారులు, సంబంధిత విభాగాల ఇంజినీర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మల్టీ అసెట్ ఫండ్స్.. మదుపరులకు ఓ స్మార్ట్ ఆప్షన్




భారతీయ మదుపరులకు స్థిరమైన పోర్ట్‌ఫోలియోనే ప్రాధాన్యతగా ఉంటుంది. ముఖ్యంగా స్టాక్ మార్కెట్లలో ఒడిదుడుకులు ఉ న్నప్పుడు, అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు ఏర్పడినప్పుడైతే దీనికే ఇన్వెస్టర్ల తొలి ఓటు. కానీ దీర్ఘకాలంలో చూసినైట్టైతే ఈక్విటీలు మదుపరులకు పెద్ద ఎత్తునే రాబడులను అందించాయని అర్థమవుతుంది. గడిచిన దశాబ్దకాలంలో నిఫ్టీ ఆకర్షణీయ ప్రదర్శననే కనబర్చింది మరి. అయిన ప్పటికీ అత్యంత సున్నితమైన స్టాక్ మార్కెట్ కదలికలు.. ఇన్వెస్టర్లను పెట్టుబడులపట్ల ఓస్పష్టమైన నిర్ణయాన్నితీసుకోనివ్వలేకుండా చేస్తున్నాయి.

సూచీలు తీవ్ర ఆటుపోట్లకు లోనవుతున్న ప్రస్తుత సమయాల్లోనూ మదుపరులది ఇదే పరిస్థితి. ఇక సంప్రదాయ పెట్టుబడి సాధనాలుగా ఉన్న బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఎఫ్‌డీలు) పరిమిత స్థాయిలోనే రాబడులను మదుపరులకు అందిస్తున్నా.. సురక్షిత పెట్టుబడిగా ఉండటంతో వీటికుండే డిమాండ్ వీటిది. కానీ పన్ను చెల్లింపుల అనంతరం ద్రవ్యోల్బణాన్ని అధిగమించే రాబడులను అందించడంలో ఇవి విఫలమనే చెప్పవచ్చు. ఇలా పెట్టుబడుల విషయంలో మదుపరులకు అన్నివిధాలుగా లాభసాటి వేదికలే పెద్దగా కనిపించడం లేదు. మరి ఏం చేయాలి?

చక్కని ప్రత్యామ్నాయం: పెట్టుబడులపట్ల స్పష్టతలేని మదుపరులకు ఓ చక్కని ప్రత్యామ్నాయంగా మల్టీ అసెట్ ఫండ్స్ నిలుస్తున్నాయి. ఈ ఫండ్స్.. ఈక్విటీలు, డెట్ మార్కెట్లు, రియల్ ఎస్టేట్, బంగారం లేదా ఇతర కమోడిటీల్లో పెట్టుబడుల్ని పెడుతాయి. తద్వారా పెట్టుబడుల్లో వైవిధ్యాన్ని కనబరుస్తాయి. ఓవైపు స్టాక్ మార్కెట్లలో.. మరోవైపు బాండ్లు, బంగారం వంటి వాటిపై ఇన్వెస్ట్ చేస్తూ హెచ్చుతగ్గులను సమన్వయం చేసుకుంటాయి. ఈ క్రమంలోనే మదుపరులకు మార్కెట్‌లో ఎలాంటి పరిస్థితులున్నా రిస్క్‌ను అధిగమిం చే రాబడులను అందించగలుగుతాయి. నిజానికి మ్యూచువల్ ఫండ్స్‌ల్లో మల్టీ అసెట్ ఫండ్‌నూ ఓ రకమనే చెప్పవచ్చు. అందుకే వీటిని హైబ్రిడ్ మ్యూచువల్ ఫండ్స్‌గా పేర్కొంటారు. ఇక భారత్‌లో మల్టీ అసెట్ అల్లోకేషన్ ఫండ్స్.. ఈక్విటీ, డెట్, గోల్డ్ లేదా ఇతర కమోడిటీల్లో ఒక్కోదాంట్లో కనీసం 10 శాతమైనా పెట్టుబడుల్ని పెట్టాలని మార్కెట్ రెగ్యులేటర్ సెబీ నిబంధనలు చెప్తున్నాయి.

బంగారంపై పెట్టుబడులు ఎలా?: మల్టీ అసెట్ ఫండ్స్ సాధారణంగా గోల్డ్ ఈటీఎఫ్‌లు, గోల్డ్ ఫండ్ ఆఫ్ ఫండ్ల ద్వారా బంగారంలో పెట్టుబడుల్ని పెడుతాయి. అప్పుడప్పుడు సావరిన్ గోల్డ్ బాండ్ల (ఎస్‌జీబీ)లోనూ ఇన్వెస్ట్ చేస్తాయి. దీంతో మల్టీ అసెట్ ఫండ్స్‌ను ఎంచుకున్న ఇన్వెస్టర్లు.. భౌతిక బంగారాన్ని కొనడం, నిల్వ చేయడం వంటివి చేయకుండానే పరోక్షంగా గోల్డ్ రేట్లను ప్రభావితం చేయగలుగుతున్నారని చెప్పవచ్చు. అయితే ఈక్విటీలు, ఫిక్స్‌డ్ ఇన్‌కమ్‌ల్లోనే ఎక్కువగా ఇన్వెస్ట్ చేస్తున్న మల్టీ అసెట్ ఫండ్స్.. కేవలం 10-20 శాతం పెట్టుబడుల్నే గోల్డ్‌పై పెడుతున్నది. దీంతో ఇక్కడ గోల్డ్ మద్దతు పాత్రనే పోషిస్తున్నది. అయినప్పటికీ ఒడిదుడుకులను తట్టుకొని రిస్క్ అడ్జస్టెడ్ రిటర్న్‌ను పెంచుకోవడానికి ఇది దోహదం చేస్తున్నది. కానీ ద్రవ్యోల్బణాన్ని అధిగమించేలా లేదా గోల్డ్ ర్యాలీని అందిపుచ్చుకోవాలన్నా ఈ మాత్రం పెట్టుబడులు చాలవు. అలాంట ప్పుడు సావరిన్ గోల్డ్ బాండ్లు, గోల్డ్ ఈటీఎఫ్‌లు, డిజిటల్ గోల్డ్ వంటి సాధనాలను ఎంచుకోవడం ఉత్తమం. అప్పుడు మాత్రం మల్టీ అసెట్ ఫండ్స్‌ను కాకుండా నేరుగా గోల్డ్ ఇన్వెస్ట్‌మెంట్లకు దిగడమే తెలివైన పని. వాటికి ఎస్‌జీబీలు, గోల్డ్ ఈటీఎఫ్‌లు, గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్ ఉత్తమం. అయితే గోల్డ్ రేట్లు ఆల్‌టైమ్ హైలో ఉన్నందున ఆచితూచి నిర్ణయాలు తీసుకోవడం లాభదాయకమని మరువద్దు.

ప్రయోజనాలు: ఒకే ఫండ్‌లో గోల్డ్, ఈక్విటీ, ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ పెట్టుబడులకు ఆస్కారం . మార్కెట్ పరిస్థితులనుబట్టి ఫండ్ మేనేజర్లు చురుగ్గా అలోకేషన్స్‌ను సర్దుబాటు చేస్తూంటారు.

సాధారణంగా స్టాక్ మార్కెట్లు నష్టాల్లో ఉంటే బంగారం ధరలు పెరుగుతూపోతాయి. దీనికి తగ్గట్టే ఫండ్ మేనేజర్లు నిర్ణయం తీసుకుంటారు కాబట్టి ఇన్వెస్టర్లకు నష్టాల భయం ఉండదు.

3 ఏండ్లు దాటితే మల్టీ అసెట్ ఫండ్స్ పెట్టుబడులకు దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను వర్తిస్తుంది. నేరుగా బంగారంపై పెట్టుబడులతో పోల్చితే ఇండెక్సేషన్‌తో ఇది మరింత పన్ను ప్రభావవంతంగా ఉంటుంది. గోల్డ్ ఈటీఎఫ్‌లు లేదా ఫండ్ ఆఫ్ ఫండ్స్ రిటర్న్‌పై ఆధారపడి బంగారంపై పెట్టుబడుల నిర్ణయాన్ని తీసుకోవద్దు. మదుపరులు బంగారంపై పెట్టుబడుల మీదనే దృష్టిసారించడం తగదు. తొలిసారి పెట్టుబడులకు దిగుతున్న ఇన్వెస్టర్లకు మల్టీ అసెట్ ఫండ్స్ అనువైనవి.

## అక్రమ ఇసుక తవ్వకాలను అడ్డుకున్న గ్రామస్థులు



భద్రాద్రి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తెగడ పంచాయతీలోని రాజీవ్ నగర్ కాలనీలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. గోమ్ముగూడెం పంచాయతీ ఇసుక ర్యాంపు కి రోడ్ ని నిర్మించడం కోసం నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది రేసింగ్ కాంట్రాక్టర్లు రాత్రి పగలు తేడా లేకుండా ప్రభుత్వ భూమి లో జె సి బి మిషన్స్ ధ్వారా అక్రమ గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో అక్రమ తోలకాలకి అడ్డుకట్ట వేసి తగు చర్యలు తీసుకోవాల్సిన సంబధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడమ్ వలన ప్రభుత్వ భూమి,గుట్టలు అక్రమార్కులు కొల్లగొట్టడటమే గాక తవ్విన గ్రావెల్ గ్రామల నుంచి టిప్పర్ల ధ్వారా రవాణా చేస్తుండటం వల్లన పచ్చని పల్లెలలోని రోడ్లు గుంతలమయం ఔతున్నయని గ్రామస్థులు వాపోతున్నారు.. ఇక ఈ తథంగం అంతా స్థానిక రెవెన్యూ అధికారుల అండదండలతో జరగడం వల్లన రేజింగ్ కాంట్రాక్టర్ రెచ్చిపోతున్నారు అని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అంతెకాకుండ వేసవిలో ప్రజలు నీటి కోసం అల్లాడుతుంటే ఇసుకసురులు మాత్రం భగీరథ పైప్ లైన్లను తవ్వకాలకు అడ్డు వస్తున్నాయని పైపులైన్లను సైతం బద్దలు కొట్టారు.. దీంతో గ్రామాల ప్రజలు తాగునీటి కోసం అల్లాడుతున్నామని ఆరోపిస్తున్నారు.

# నవ్వడం నలభై విధాల మేలు



**-ఆరోగ్యం, ఆనందాన్నిచ్చే హాస్యాన్ని అందరూ ఆస్వాదించాలి**
**-దుర్గా నగర్ కాలనీ హాస్యప్రియులు**
**-ఖనిలో ఘనంగా జరిగిన నవ్వుల దినోత్సవ వేడుకలు**
**-కామెడీ స్కిట్స్ తో అలరించిన స్మైల్ ప్లీజ్ సభ్యులు**
**-సర్వేశ్ డ్యాన్స్ ఇన్స్టిట్యూట్లో కేక్ కటింగ్**


గోదావరిఖని:నాడు నవ్వు నాలుగు విధాల చేటని అనే వారని, కానీ నేడు నవ్వడం నలభై విధాల మేలని, ఆరోగ్యంతోపాటు ఆనందాన్నిచ్చే హాస్యాన్ని అందరూ ఆస్వాదించాలనీ దుర్గా నగర్ కాలనీ హాస్యప్రియులు అన్నారు. ప్రపంచ నవ్వుల దినోత్సవం సందర్భంగా గోదావరిఖని దుర్గానగర్ కాలనీ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో స్థానిక స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ బృందం ఆదివారం రాత్రి 'హాస్య వల్లరి' కార్యక్రమంలో అందరినీ కడుపుబ్బా నవ్వించారు. ఈ సందర్భంగా దుర్గా నగర్ కాలనీ కమిటీ, స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ యాంత్రిక జీవనంలో మనిషికి మనిషికి మధ్య బాంధవ్యాలతో పాటు.. అందరూ ఒకచోట చేరి నవ్వడం కూడా కరువైందన్నారు. మొబైల్ ఫోన్లకు పూర్తిగా బానిసగామారి ఎదురెదురుగా ఉన్నా ఒకరినొకరు మాట్లాడుకోలేని పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్వ కాలంలో మన జీవన నడవడికతోనే హాస్యం పండేదని.. కానీ ఇప్పుడు సాటి మనిషి ఎదురైనప్పుడు పొడి పొడి మాటల పలకరింపుల పదాలతో నిత్యజీవితంలో హాస్యమే కరువైందని చెప్పుకొచ్చారు. ఇక్కడ హాస్యాన్ని అందరికీ పంచాలని స్మైల్ ప్లీజ్ లాంటి సంస్థలు ముందుకు వచ్చి లాఫింగ్ క్లబ్ ను ఏర్పాటు చేసి ప్రజలను హాస్యం వైపు నడిపించే ప్రయత్నం చేస్తున్నారని, వారికి అందరూ అండగా నిలవాలని కోరారు. అనంతరం స్మైల్ ప్లీజ్ అధ్యక్ష కార్యదర్శులు మేజిక్ రాజా, చంద్రపాల్, సభ్యులు కాసిపాక రాజమౌళి, తాళ్లపల్లి నారాయణ, మేజిక్ హరి ప్రదర్శించిన కామెడీ స్కిట్స్, సిహెచ్ ఉపేందర్ జోక్స్ సభికులను కడుపుబ్బ నవ్వించాయి. అంతకుముందు స్థానిక దుర్గా నగర్ లోని సర్వేశ్ డ్యాన్స్ ఇన్స్టిట్యూట్లో ప్రపంచ నవ్వుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో లాఫింగ్ క్లబ్ సభ్యులు, గోదావరిఖని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్యామ్ సుందర్, సీనియర్ పాత్రికేయులు దయానంద్ గాంధీ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, పొన్నం విజయ్ కుమార్ గౌడ్, మొగరం గట్టయ్య, బంగారి మల్లేష్, జంగపల్లి పోషం, దుర్గా నగర్ లేబొర్ కాలనీ గౌరవాధ్యక్షులు పీఎస్ అమరేందర్, అధ్యక్ష కార్యదర్శులు తూముల రాజేశ్వర్ రావు, జక్కుల నారాయణ, కోశాధికారి పోకల ఆంజనేయులు, కొల్లూరి శ్రీనివాస్, బుచ్చి రెడ్డి, కంది రవీందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సత్యనారాయణ రావు, నాగేశ్వరరావు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక చకచకా అమరావతి పనులు



విజయవాడ, మే 5,: ఏపీ రాజధాని అమరావతి ప్రాధాన్యత, ప్రత్యేకత, నిర్మాణంపై సాక్షాత్తూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన కీలక వ్యాఖ్యలివి. ప్రధాని చేసిన ఈ వ్యాఖ్యలతో ఏపీకి ఒక భరోసా, రాజధాని కల సాకారమైందన్న ఒక నమ్మకం కలిగినట్లు అయింది. రాజదాని అమరావతి నిర్మాణాన్ని మనం చెయ్యాలి?మనమే చెయ్యాలని మోదీ నొక్కిమరీ చెప్పారు. అంటే ఏపీలో ఇప్పుడున్నది కూటమి ప్రభుత్వం. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి కూటమిగా ఏర్పాడ్డాయి. కేంద్రంలో బీజేపీ సర్కార్ ఉంది. దీంతో రాజధాని నిర్మాణానికి పూచికపుల్లంతా అడ్డుకూడా రాదనేది మోదీ మాటలను బట్టి అర్థం చేసుకోవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాజధాని నిర్మాణానికి కావాల్సిన నిధులిచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. కావాల్సిందల్లా రాజధాని నిర్మాణం..అదీ కేంద్రం సహకారంతో ఏపీలోని కూటమి ప్రభుత్వం పూర్తి చేయాలని మోదీ స్పష్టంగా చెప్పకనే చెప్పారన్నారు. వడ్డించేవాడు మనవాడైతే బంతిలో ఎక్కడ కూర్చుంటే ఏంటి అన్నట్లుగా?కేంద్రంలో మోదీ సర్కార్ ఉ ండడంతో ఇక రాజధాని అమరావతి నిర్మాణానికి ఎవరూ అడ్డుపడరని..ఏదీ అడ్డు రాదని?చక చకా రాజధానిని సీఎం చంద్రబాబు నిర్మించుకోవాలని ఫుల్ పవర్స్ ఇచ్చేశారు ప్రధాని మోదీ. 2019 ఎన్నికల్లో జగన్ సీఎం కావడంతో అమరావతి నిర్మాణానికి ఒక్కసారిగా బ్రేకులు పడ్డాయి. మూడు రాజధానుల అంశాన్ని జగన్ తెరపైకి తేవడంతో అప్పటివరకున్న అమరావతి తెరమరుగైంది. సీన్ కట్ చేస్తే ఏపీలో ఇప్పుడు కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. దీంతో రాజధాని అమరావతిపై ఐదుకోట్ల ఆంధ్రుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. మరోసారి ప్రధాని మోదీ అమరావతి పునర్మిర్మాణ పనులను ప్రారంభించడంతో..ఐదు కోట్ల ఆంధ్రులు కన్న కలలు ఎట్టకేలకు సాకారం కాబోతున్నాయి. ఉమ్మడి ఏపీ విభజన తర్వాత ఇన్నాళ్లూ రాజధాని లేని రాష్ట్రంగా ఉన్న ఏపీకి ఇప్పుడొక రాజధాని అనేది ఖరారైంది. దీంతో ఆంధ్రుల కలల రాజధాని అమరావతి తిరిగి పురుడు పోసుకుంది. అనేక సవాళ్లు, పోరాటాల మధ్య అమరావతి పునరుజ్జీవం పొందింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి రాజధాని అమరావతి బాటలు వేయనుంది. ప్రధాని మోదీ రాకతో అమరావతి 2.0 మొదలైంది. ఏపీ రాష్ట్రంలో నవశకం మొదలైందనే చెప్పాలి. అమరావతి నిర్మాణ పనులను ఏకకాలంలో చేపట్టేలా దాదాపు 77,250 కోట్లతో అంచనాలు సిద్ధం చేసింది కూటమి ప్రభుత్వం. ఇదే క్రమంలో 49వేల కోట్ల పనులకు ఇప్పటికే టెండర్లను ఖరారు చేసింది. దీంతో రాజధాని నిర్మాణ పనులను పరుగులు పెట్టిస్తోంది. ఎట్టిపరిస్థితుల్లోనూ వీలైనంత తొందరగా పని పూర్తి చేయాలని ఫిక్సయ్యింది. ఇదే సమయంలో రాజధాని అమరావతికి రైలు సౌకర్యం కల్పించేందుకు రైల్వే బోర్డు కూడా అంగీకారం తెలుపుతూ 2వేల 47కోట్లను మంజూరు చేసింది. ఎర్రుపాలెం-నంబూర్ మధ్య 56.53 కి.మీ. మేర రైల్వే లైన్ రానుంది. అదేవిధంగా 189.4 కి.మీ. పొడవున అమరావతి అవుటర్ రింగ్ రోడ్ ను 16,310 కోట్లతో చేపట్టేందుకు కేంద్రం ఆమోదించింది. దీనికి సంబంధించిన ఖర్చును భరించేందుకు కేంద్రం ముందుకొచ్చింది. మొత్తానికి కేంద్రం సహకారంతో అమరావతి నిర్మాణ పనులు చకచకా సాగిపోనున్నాయి. దీంతో ఏపీ రాజధాని అమరావతి కల అతి త్వరలోనే సాకారం కాబోతుంది. మరో మూడు, మూడున్నరేళ్లలో అమరావతి ఓ అందమైన రూపాన్ని సంతరించుకోనుంది. దీని కోసం ఐదు కోట్ల ఆంధ్రులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు.

# కొల్లేరు పక్షులను, ప్రజలనూ కాపాడుకోవాలి



ఆసియాలో పెద్దదైన సహజసిద్ధ మంచినీటి సరస్సు కొల్లేరు. పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల నడుమ 10 మండలాల్లో లోతట్టు గ్రామాలు (బెడ్) 46, చేర్చి ఉన్న గ్రామాలు (బెల్ట్) 74తో సహా 120 గ్రామాలలో 77 వేల ఎకరాల విస్తీర్ణంలో వ్యాపించి ఉంది. 5 లక్షలకు పైగా జనాభా నివశిస్తున్నారు. జిల్లాల పునర్విభజనలో అత్యధిక భాగం ఏలూరు జిల్లాకు వచ్చింది. వందల రకాల పక్షులు లక్షలాదిగా ఆవాసముంటున్నాయి. కొన్ని వేల కిలోమీటర్ల దూరంలో వున్న సైబీరియా పక్షులు సైతం వలస వస్తుంటాయి.అలాంటి కొల్లేరు నేడు కాలుష్యమయం అయింది. దీనికితోడు ఆక్వా మాఫియా కొల్లేరునంతా ఆక్రమించి చేపల చెరువులు తవ్వేసింది. దీంతో కొల్లేరు గమనానికి ఆటంకం ఏర్పడి బుడమేరు సైతం పొంగి విజయవాడ నగరాన్ని ముంచెత్తింది. చిత్తడి నేలల పరిరక్షణ కరవైంది. పక్షులకు ఆవాసంగా ఉన్న కొల్లేరు అభయారణ్యం కనుమరుగౌ తున్నది. లాభాలే పరమావధిగా ఉన్న పరిశ్రమల యజమానులు మురికి జలాల శుద్ధి ప్లాంటేషన్లు ఏర్పాటు చేయనందున, చేసినా నిర్వహించనందున వ్యర్ధ జలాలు యథావిధిగా కొల్లేరులోకి వదులుతున్నారు. కొల్లేరు పరిసరాల్లోని ఆక్వా చెరువులో వాడే కోళ్ళ వ్యర్థాలు, జలాలు ఇందులోనే కలుస్తున్నాయి. ఈ కాలుష్యాన్ని అరికట్టే చర్యలు ఏ ప్రభుత్వాలూ తీసుకున్న దాఖలాలు లేవు. కొల్లేరు 3వ కాంటూరు పైబడి 40 వేల ఎకరాల భూములున్నాయి. వీటిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 146 సొసైటీల కింద 17 వేల ఎకరాలున్నా యి. మిగిలినవి పట్టా భూములు. కొల్లేరు ప్రజలు అత్యధికులు ఈ సొసైటీ భూములు లేదా జిరాయితీ భూములు ఎకరం నుండి అరెకరం కల్గినవారే అత్యధికులు. చేపల వేట, వ్యవసాయ కూలీ పనులతోపాటు ఈ భూముల్లో చేపల చెరువులే కొల్లేరు ప్రజలకు ఆధారం.తమ రాజకీయ ప్రయోజనాల కోసం, పర్యావరణ పరిరక్షణ పేరుతో 2005లో నాటి చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన 120 జీవోనే ఈ పరిస్థితికి మూలమైంది. ఈ జీవో ఆధారంగా రాష్ట్రంలో కొందరు పర్యావరణ పరిరక్షణ కోసమంటూ సుప్రీం కోర్టుకెక్కారు. దీంతో సుప్రీంకోర్టు పర్యావరణ పరిరక్షణ, చిత్తడి నేలల పరిరక్షణకు యు.ఎన్.ఓ. తీర్మానం, పక్షుల పరిరక్షణ ఆధారంగా కొల్లేరులో 5వ కాంటూరులో ఆక్వా చెరువులు తొలగించాలి, అభయారణ్య నిబంధన లు కఠినంగా అమలు చేయాలని ఆదేశించింది. పదో కాంటూరు వరకు సున్నిత ప్రాంతంగా గుర్తించి పరిరక్షించాలని చెప్పింది. ఇది స్థానిక ప్రజల మనుగడకు ప్రశ్నార్థకంగా మారింది. ఎన్నికల సందర్భం గా కొల్లేరును 3వ కాంటూరుకు కుదిస్తామని భీమవరం సభలో ప్రధాని మోడీ హామీ ఇచ్చారు. గత అసెంబ్లీలో ఈ మేరకు తీర్మానం చేశారు. బాంబులతో చెరువుల తొలగింపు సందర్భంగా నాటి ముఖ్య మంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఎకరాకు లక్ష రూపాయలు పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు. ఇవేవీ అమలుకు నోచుకోలేదు. 3వ కాంటూరుకు కుదించడమెలా ఉ న్నా 10వ కాంటూరు వరకూ సున్నిత పర్యావరణ పరిరక్షణ ప్రాంతంగా విస్తరిస్తున్నారు. ఇందుకు ఎన్నికల ముందు, తర్వాత గ్రామ సభలు తూతూ మంత్రంగా జరిపారు. ఇదే జరిగితే ఏలూరు, ఆకివీడు పట్టణాలు సహా 89 గ్రామాలు మొత్తం అభయారణ్య నిబంధనల కిందకు వస్తాయి. అపుడు పూర్తిగా ప్రజల రోజువారీ జీవనమంతా అటవీశాఖ అధీనంలోకి వెళ్తోంది. అన్ని సందర్భాలలోనూ పాలక పార్టీలన్నీ కొల్లేరు ప్రజల పట్ల మోసపూరి తంగా వ్యవహరిస్తున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నపుడు ప్రజల పక్షం. అధికారంలో ఉంటే నిరంకుశత్వం లేదా మాయమాటలు, భ్రమలతో అప్పటికప్పుడు తాత్కాలికంగా గట్టెక్కించే చర్యలతో చేతులు దులుపు కుంటున్నారు. అన్ని సందర్భాల్లోనూ సిపిఎం శాస్త్రీయమైన, ప్రజల పరిరక్షణ వైఖరితో కొల్లేరు ప్రజలకు దన్నుగా నిలుస్తున్నది.భారీ వర్షాల కాలంలో కొల్లేరే కాకుండా ఇతర ప్రాంతాలకు కూడా వరద ముంపు రాకుండా ఉండలన్నా, ప్రజలు, పక్షులు రక్షించబడాల న్నా ఇప్పటికే జస్టిస్ మిత్రా, శ్రీరామకృష్ణయ్య కమిటీలు లోతైన పరిశీలనతో తగు పరిష్కారాలు చెప్పాయి. ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే వాటిని అమలు చేయాలి. ఫ్యాక్టరీలు, మున్సిపాలిటీల వ్యర్ధ జలాలు రాకుండా అరికట్టాలి. ఏరులు, కాల్వల పూడికలు తీసి, వెడల్పు చేయాలి. కొల్లేరును 3వ కాంటూరుకు కుదించాలి. ఆ ప్రాంతంలో పక్షుల పరిరక్షణకు, పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. 3వ కాంటూరుపైన ఉన్న భూముల్ని పేదలకు పంచాలి. జిరాయితీ, సొసైటీ భూముల్లో సాగుకు అనుమతించాలి. ఈ ప్రాంత ప్రజలకు సురక్షిత మంచినీటి సరఫరాకు ప్రత్యేక వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేయాలి. అన్ని గ్రామాల్లో రోడ్లు నిర్మించాలి. ఉపాధి హామీ పనులు ప్రత్యేకంగా 200 రోజులకు పెంచి అమలు చేసి కొల్లేరు ప్రజల్ని ఆదుకోవాలి. వీటన్నిటితోపాటు ప్రస్తుతం సుప్రీంకోర్టు గ్రీన్ ట్రిబ్యునల్‌లో సాగుతున్న వ్యాజ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతివాదులుగా చేరి ప్రజల పక్షాన మాట్లాడాలి. 3వ కాంటూరుకు కుదించేలా శాశ్వతంగా ఓ చట్టాన్ని తీసుకురావాలి. ఇందుకు కొల్లేరు ప్రజలు నాటి పోరాట స్ఫూర్తితో ఐక్యం కావాలి.

## నాణ్యంగా.. స్వచ్ఛంగా ఏసీ గాలి


### శుద్ధి చేసే టెక్నాలజీ అభివృద్ధి వినియోగిస్తున్న ఓ స్టార్టప్



న్యూఢిల్లీ: ఎయిర్ కండిషనర్ నుంచి వచ్చే గాలి నాణ్యతను మెరుగుపరచడంతోపాటు, ఏసీ మన్నిక, సమర్థతలను పెంచే ఎయిర్ ప్యూరిఫయర్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. ఈ సరికొత్త ఏసీ ఫిల్టరేషన్ టెక్నాలజీ పీఎం 2.5-పీఎం 1 వరకు కాలుష్య కారకా లను, అలర్జీ, వ్యాధుల కారకాలను అడ్డుకోగలదు. ఈ సాంకేతికతను ఐఐటీ-బాంబే అభివృద్ధి చేసింది. దీనిని ఏఐఆర్‌టీహెచ్ అనే స్టార్టప్ విజయవంతంగా పరీక్షించింది. మెరుగైన ఆరోగ్యం కోసం పరిశుభ్రమైన గాలిని ఈ ఏసీలు అందిస్తాయని ఆ కంపెనీ తెలిపింది. ఈ కొత్త సాంకేతికత కలిగిన ఏసీని నిరంతరాయంగా ఉపయోగించినపుడు, విద్యుత్తు వినియోగం సాధారణ ఏసీలతో పోల్చుకుంటే 13 శాతం తగ్గుతుందని సదరు కంపెనీ చెప్పింది. మూడు నెలల తర్వాత కూలింగ్ కెపాసిటీ నామమాత్రంగా 4 శాతం తగ్గుతుందని పేర్కొంది. ఈ టెక్నాలజీ ఏసీ ఫ్రెండ్లీ అని తెలిపింది. ఏఐఆర్‌టీహెచ్ ఏసీ ప్యూరిఫయర్‌ను అమర్చిన ఏసీ నుంచి వచ్చే గాలిని పరిశీలించినపుడు%ా%అది 1,500 సిగరెట్లు తక్కువగా కాల్చడంతో సమానమని వివరించింది. వినియోగదారుల ఊపిరితిత్తులను మాత్రమే కాకుండా, ఏసీని కూడా ఈ టెక్నాలజీ కాపాడుతుందని ఈ కంపెనీ వ్యవస్థాపకుడు, సీఈఓ రవి కౌశిక్ చెప్పారు. ఆయన ఐఐటీ-బాంబేలో ఏరోసోల్ సైంటిస్ట్.

# శ్రమ జీవన సౌందర్యం

## ఇస్లాం బోధ



అన్నింటికంటే అత్యుత్తమ సంపాదన ఏదీ? అని ముహమ్మద్ (సఅ సం)ను కొందరు సహచర మిత్రులు అడిగారు. 'తన స్వహస్తాలతో సంపాదించిన దానికంటే ఉత్తమమైన సంపాదన మరొకటి లేదు' అని చెప్పారు. ప్రవక్త చెప్పిన ఈ మాట శ్రమ శక్తి ఔన్నత్యాన్ని తెలి యజేస్తుంది. పనీపాటా లేకుండా తిరగడం ఇస్లాం స్ఫూర్తికి విరు ద్ధమైన విషయం. చాలామంది పని చేయకుండా, చేతులకు మట్టి అంటకుండా డబ్బు సంపాదించాలని అనుకుంటారు. సంపాదన కోసం దగ్గరి మార్గాలు వెతుక్కుంటారు. ప్రాపంచికంగా వారు తమ అవసరాలు తీర్చుకుంటారేమో కాని, ధార్మికంగా వాళ్లు విజయం సాధించలేరు. చాలా సంవత్సరాల క్రితం శ్రమ గొప్పతనాన్ని ముహమ్మద్ ప్రవక్త చాటి చెప్పారు. ఒకసారి ఒక సహచరుడు కట్టెలు కొట్టి కొట్టి చేతులు బొబ్బలెక్కాయి. ముహమ్మద్ ప్రవక్త (సఅసం) అతని చేతులను తన రెండు చేతులతో పట్టుకొని ముద్దాడారు. ఇలాంటి కష్టజీవులంటే అల్లాహ్‌కు ఎంతో ఇష్టమని చెప్పారు. పని చిన్నదైనా, పెద్దదైనా పని పనే అవుతుంది. చేసే పనిని శ్రద్ధగా చేయాలి. స్వహస్తాలతో పనిచేసి సంపాదించడం పట్ల సిగ్గుపడాల్సిన పనేం లేదు. ఖాళీగా కాలక్షేపం చేయడం కంటే ఎప్పుడూ ఏదో ఒక పనిలో లీనమవడం ఉత్తమం. 'ఖాళీ మెదడు దెయ్యాల కొంప' అనే సామెత ఉండనే ఉన్నది. ఏ పనీ లేనివారే పాపాలకు, నేరాలకు ఒడిగడుతుంటారు. పనుల్లో చిన్న పనులు, గొప్ప పనులనేమీ ఉండవు. ఎవరు చేసే పని వారికి గొప్ప. ప్రతీ ఒక్కరూ పనిచేసి సంపాదించి ఉపాధిని పొందడమే ఆత్మగౌరవం. అక్రమ మార్గాల ద్వారా ఆర్జించడం ధర్మ నిషేధం. అక్రమ మార్గాల ద్వారా పొట్టపోసు కున్న శరీరం నరకాగ్నిలో కాలిపోతుందని ప్రవక్త హెచ్చరిక.

# ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ లకు కృతజ్ఞతలు తెలిపిన విడిసి, ఎండిసి

**భూ భారతి పైలెట్ మండలంగా గుర్తించినందుకు హర్షం**

**రైతులు భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి :చుక్క గంగారెడ్డి**



బుగ్గారం / జగిత్యాల జిల్లా:జగిత్యాల జిల్లాలో బుగ్గారం మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్ మండలంగా గుర్తించి సోమవారం రెవెన్యూ సదస్సులు ప్రారంభించినందులకు ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు, జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ కు, ఇతర అధికారులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు బుగ్గారం విడిసి, ఎండిసి లు కృతజ్ఞతలు తెలిపాయి. గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నక్క చంద్రమౌళి అధ్యక్షతనసోమవారం మండల కేంద్రంలో రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి కమిటి కన్వీనర్ చుక్క గంగారెడ్డి మాట్లాడుతూ రైతులు ఇట్టి గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ లు మండలాన్ని పైలెట్ మండలంగా గుర్తించడం హర్షణీయం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్గం, ఎమ్మెల్యేలు ఏక తాటితో వ్యవహరించి రైతుల సమస్యలను, ప్రజల సమస్యలను అర్థం చేసుకొని ఎంతో ప్రతిష్టాత్మకంగా భూ భారతి చట్టాన్ని తెరపైకి తేవడం జరిగిందన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం నేటి నుండి ఈ నెల 16 వరకు జరిగే రెవెన్యూ సదస్సులకు రైతులు, ప్రజలు తగిన ఆధారాలతో సహా హాజరై మీకున్న భూ సమస్యలపై విజ్ఞాపన పత్రాలు అందజేయాలన్నారు. నిరక్షరాస్యులైన రైతులకు ఆయా గ్రామాల్లోని యువత సహకరించి దరఖాస్తులు వ్రాసి ఇవ్వాలని కోరారు. బుగ్గారం మండలంలో వందకు - వంద శాతం భూ సమస్యలు తొలగించే విధంగా అధికారులు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎండిసి కో - కన్వీనర్ పెద్దనవేణి రాగన్న, విడిసి సభ్యులు, మాజీ ఎంపీటీసీ నగునూరి చిన్న రామాగౌడ్, మాజీ ఉ ప సర్పంచ్ పెద్ద రామ గౌడ్, కోడిమ్యాల రాజన్న, పెరంభూదూరి రామకృష్ణ స్వామి, పరమాల మల్లయ్య, సిరికొండ గంగన్న, ఆకుల రాజన్న, పచ్చిమట్ల సత్తన్న తదితరులు పాల్గొన్నారు

## క్రీడాకారులకు ప్రోత్సాహమే ధ్యేయంగా క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

### నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

విశాఖపట్నం మే 5: క్రీడలకు విశాఖ నగరం ఎంతో అనుకూలమైనదని, క్రీడల అభివృద్ధికి జీవీఎంసీ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, క్రీడాకారులకు, క్రీడలకు తన సంపూర్ణ ప్రోత్సాహం అందిస్తానని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం పెందుర్తి లోని మేయర్ స్వగృహంలో విశాఖ నగరానికి చెందిన 13 సంవత్సరాల అంతర్జాతీయ క్రీడాకారిణి శ్రీ సాహితి రోలర్ ఆర్టిస్టిక్ స్కేటింగ్ లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించినందుకు మేయర్ ఆమెను అభినందించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరం క్రీడలకు ఎంతో అనుకూలమైనదని ఎంతోమంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలలో వారి ప్రతిభను చాటుకున్నారని అలాగే శ్రీసాహితి రోలర్ ఆర్టిస్టిక్ స్కేటింగ్ లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిందని కొనియాడారు. ఇంత ఘనత సాధించి ప్రతిభ కనబరిచిన శ్రీసాహితి కు తన వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని, జీవీఎంసీ తరఫున సహాయ సహకారాలు క్రీడలకు అందిస్తానని,విద్యార్థులు నగరంలో ఉన్న క్రీడా సదుపాయాలను వినియోగించుకొని క్రీడల్లో రాణించి విశాఖ నగర కీర్తిని మరింత పెంచి నగరానికి ఘనతను సాధించి మంచి పేరు ప్రతిష్టలను తేవాలని తెలిపారు.

# అడ్డగోలు నిర్మాణాలు...

హైదరాబాద్, మే 5,: భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిని కేటాయించి ఆ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేలా ప్రభుత్వం కృషి చేస్తుంటే కొందరు ఇదే అదనుగా భావించి సర్కారు భూమిలో వాణిజ్య దుకాణాలను, భవనాలను ఏర్పాటు చేసుకొని దర్జాగా లబ్దిపొందుతున్నారు.. దీనిని నివారించాల్సిన గ్రామ పంచాయతీ, రెవెన్యూ అధికారులు మామూళ్ళ మత్తులో ఊగిపోతూ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు...పైగా రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయంటూ అధికారులను బెదిరిస్తూ దర్జాగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా సర్కారు భూమిలో వాణిజ్య దుకాణాలు, భవనాన్ని ఏర్పాటు చేసుకున్నారు.ఇదేమిటని అడిగే నాథుడు లేకపోవడంతో వారు అడిందే ఆట పాడిందే పాటలా కొనసాగుతోంది. వివరాల్లోకి వెళ్తే..కొండాపూర్ మండలం సీహెచ్ కోనాపూర్ గ్రామ శివారులోని గేట్ వద్ద సర్వే నం బర్ 54లో గల ప్రభుత్వ భూమిని గతంలో వీరేశం యాదవ్ అనే వ్యక్తికి సాగు చేసుకోవడానికి కొంత భూమిని కేటాయించారు. కాగా గత నాలుగైదు సంవత్సరాల క్రితం సదరు లబ్దిదారుడు ఆ భూమిని సాగు చేయకుండా ఆ స్థలంలో ఎలాంటి అనుమతి లేకుండా భవనం నిర్మించుకున్నారు. అంతేగాకుండా రేకులతో వాణిజ్య దుకాణాలను ఏర్పాటు చేసి కిరాయికి ఇవ్వడం జరిగింది. ఈ నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు కూడా తీసుకోకుండా తనను అడిగేవారు లేరంటూ దర్జాగా అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఇందుకు తగ్గట్టు సంబంధిత అధికా రులు సైతం అతనికే వత్తాసు పలకడంతో అడ్డూఅదుపు లేకుండా పోయింది. ప్రభుత్వం కేటాయించిన భూమిలో కేవ లం సాగు మాత్రమే చేసుకోవాలనేది నిబంధన. ఒకవేళ లబ్దిదారుడు సాగు చేసుకోని పక్షంలో ఆ భూమిని తిరిగి ప్రభుత్వం స్వాధీ నం చేసుకోవాలి. కానీ ఇక్కడ అధికారులు, రాజకీయ నాయకుల అండదండలతో సద రు లబ్దిదారుడు దర్జాగా భవనాన్ని నిర్మించడమే కాకుండా వాణిజ్య దుకాణాలను కూడా ఏర్పాటు చేసుకొని కావల్సినంత రాబడి పొందుతున్నాడు.ప్రభుత్వ భూమి లో యథేచ్ఛగా నిర్మాణాలు చేస్తున్నా అధికారులు కన్నెత్తి చూడలేదు. ఎందుకని ఆరా తీస్తే కిందిస్థాయి నుండి ఎమ్మెల్యే వరకు అండదండలు ఉ న్నాయని అధికారులే చెప్ప డం విశేషం. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన అతనిపై చర్యలు తీసుకోక పోవడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదుపంచాయతీ పరిధిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా పంచాయతీ అధికారులు ఎందుకు చర్యలు తీసు కోలేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు మామూళ్ళకు తలొగ్గి అక్రమ నిర్మా ణాలను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు నేరం..: ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేసినట్లు మా దృష్టికి రాలేదు. తాను ఇటీవలే బాధ్యతలు తీసుకున్నాను. అయినా ప్ర భుత్వ భూముల్లో నిర్మాణాలు చేపట్టడం నేరం. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు, వ్యాపారం చేసిన వారిపై తగు చర్యలు తీసుకుంటాంనోటీసులు జారీ చేస్తాం సర్వే నంబర్ 54లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టిన విషయంలో విచారణ చేపడుతున్నాం. వీరేశం యాదవ్కు నోటీసులు జారీ చేస్తాం. ఎవరైనా అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామంటున్నారు అధికారులు

## సర్వీసు రోడ్డులో అక్రమ నిర్మాణాలు: బీజేపీ ధర్నా

చౌటుప్పల్: యాదాద్రి భువనగిరి చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో సర్వీస్ రోడ్ లో అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని, దీంతో వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు గురై వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని, అట్టి అక్రమ కట్టడం దర్గా పై చర్యలు తీసుకోవాలని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అక్రమ కట్టడాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో కు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి వినతిపత్రం అందజేసిన . ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి,దూడల భిక్షం, బిజెపి నాయకులు పాల్గొన్నారు. గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారులపై గ్రీన్ ఫీల్డ్ హైవేలు మరియు ఎక్స్ ప్రెస్ రహదారులు నిర్మించడానికి చిత్తశుద్ధితో పనిచేస్తుంది కానీ విజయవాడ టు హైదరాబాదుకు వెళ్లే జాతీయ రహదారి 65 పై సర్వీస్ రోడ్లో అడ్డంగా ప్రార్థనా మందిరాలు నిర్వహిస్తున్న కానీ స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రి నిమ్మకు నీరు ఎత్తకుండా వ్యవహరిస్తున్నారు వీరి వ్యవహార శైలి చౌటుప్పల్ పట్టణంలో ట్రాఫిక్ తో ఇబ్బంది పడుతున్న ప్రజలను దృష్టిలో పెట్టుకొని సుమారు 114 కోట్లతో ఫ్లైఓవర్ నిర్మాణానికి కేంద్రం నిధులు కేటాయించిన తర్వాత అనుమతులు వచ్చిన తర్వాత దాని అలైన్మెంట్ ఈ దర్గా కోసం అలైన్మెంట్ మార్చారు మొదట ఎలాగైతే అనుమతులు ఇచ్చారో దాని ప్రకారమే ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టాలని ఒక వర్గం కోసం ఎదురు చూడకుండా ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా రహదారులు నిర్మించాలని కోరారు..

## సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి..

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశం**




మల్కాజిగిరి, మే 5 : సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మచ్చబొల్లారం డివిజన్ లక్ష్మమ్మ ఎన్‌క్లేవ్‌లో రూ.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన సోమవారం శంకుస్థా పన చేశారు. అనంతరం మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. గుంత లు పడిన రోడ్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించామని అన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతా లోపాలు లేకుండా పనులను అధికారులు పరిశీలిస్తారని చెప్పారు. సర్కిల్ పరిధిలోని అన్ని రోడ్లను అధికారులతో సర్వే చేయించి, అవసరమైన కాలనీల్లో వెంటనే సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తామని చెప్పారు.

# తమ్ముడు వచ్చేస్తున్నాడు



నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతోన్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'తమ్ముడు'. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు నిర్మిస్తున్న ఈ చిత్రం జూలై 4న విడుదల కానుంది. ఆదివారం దర్శకుడు శ్రీరామ్ వేణు పుట్టినరోజు సందర్భంగా రిలీజ్ డేట్‌ని మేకర్స్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఓ స్పెషల్ వీడియోను కూడా విడుదల చేశారు. ఇక ఈ వీడియో విషయానికొస్తే.. సినిమాలోని ప్రధాన తారలైన స్వసిక విజయన్, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, సీనియర్ నటి లయ, బేబీ శ్రీరామ్ ఆదిత్య ఒక్కొక్కరుగా దర్శకుడు శ్రీరామ్ వేణు దగ్గరకు వస్తారు. వీరంతా పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పేందుకే తన దగ్గరకు వస్తున్నారని శ్రీరామ్ వేణు అనుకుంటారు. కానీ వాళ్లు 'తమ్ముడు' రిలీజ్ ఎప్పుడు? ప్రమోషన్స్ ఎప్పుడు స్టార్ట్ చేస్తారు? అంటూ శ్రీరామ్ వేణుపై ప్రశ్నలను సంధిస్తారు. సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ రీఎంట్రీ ఇస్తున్న లయ.. తన పోస్టర్ కూడా రిలీజ్ చేయలేదని, తనకు రిలీజ్ డేట్ కూడా చెప్పలేదని వాపోతుంది. వారికి ఏం సమాధానం చెప్పాలో తెలీక త్వరలో ఇన్ఫామ్ చేస్తానని పంపించేస్తారు శ్రీరామ్‌వేణు. చివరిలో నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్ రావడం, శ్రీరామ్‌వేణు బర్త్‌డే కేక్ కట్ చేయడం.. జూలై 4న 'తమ్ముడు' రిలీజ్ అని అనౌన్స్ చేయడంతో వీడియో ముగిసింది. ఈ చిత్రానికి కెమెరా: కేవీ గుహన్, సంగీతం: అజనీష్ లోకనాథ్.





# బుజ్జి కన్నా అని పిలిచారు!



తమిళ చిత్రం 'లవ్‌టుడే' ద్వారా తెలుగు ప్రేక్షకులకు కూడా చేరువైంది కథానాయిక ఇవానా. 'సింగిల్' చిత్రంతో ఈ భామ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నది. శ్రీవిష్ణు హీరోగా కార్తీక్‌రాజు దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమా ఈ నెల 9న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఇవానా విలేకరులతో ముచ్చటించింది. గీతా ఆర్ట్స్ వంటి పేరొందిన సంస్థ ద్వారా తెలుగు తెరకు పరిచయం కావడం ఆనందంగా ఉందని చెప్పింది. ఈ సినిమాలో తాను డ్యాన్సర్ హరిణి పాత్రలో కనిపిస్తానని, అందరితో సరదాగా ఉంటూ కుటుంబం కోసం, తను ప్రేమించిన వారికోసం ఏం చేయడానికైనా సిద్ధపడే అమ్మాయిగా తన క్యారెక్టర్ భిన్న పార్శ్వాల్లో సాగుతుందని తెలిపింది. 'ఫుల్‌లెంగ్త్ ఫన్ మూవీ ఇది. ఫ్యామిలీతో హాయిగా ఎంజాయ్ చేసేలా ఉంటుంది. తెలుగు చాలా బ్యూటీఫుల్ లాంగ్వేజ్. ఈ సినిమా కోసం తెలుగు నేర్చుకోవడానికి ప్రయత్నించా. శ్రీవిష్ణు చాలా సహాయం చేశారు' అని ఇవానా చెప్పింది. ఈ సినిమా ప్రెస్‌మీట్ సందర్భంలో అక్కడికొచ్చిన అభిమానులు 'లవ్‌టుడే'లో తన క్యారెక్టర్ నేమ్ అయిన బుజ్జి పేరుతో 'బుజ్జి కన్నా' అని పిలవడం ఆనందాన్నిచ్చిందని, పాత్ర పేరును గుర్తుపెట్టుకొని పిలవడానికి మించిన ఆనందం ఓ నటికి మరొకటి ఉండదని తెలిపింది. 'రియల్ లైఫ్‌కి రిలేట్ అయ్యే పాత్రలు చేయాలన్నది నటిగా నా లక్ష్యం. ప్రస్తుతం పీజీ చేస్తున్నా. ఓవైపు చదువుకుంటూనే సినిమాల్లో నటిస్తున్నా. తెలుగు, తమిళంలో మంచి ఆఫర్లొస్తున్నాయి' అని ఇవానా చెప్పింది.

# లొకేషన్‌కి వచ్చిన వీరమల్లు




పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు' సినిమాకోసం ఆయన అభిమానులే కాదు, అందరు హీరోల అభిమానులూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రెండు భాగాలుగా దర్శకుడు జ్యోతికృష్ణ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తొలి పార్ట్ షూట్ దాదాపు పూర్తి కావచ్చింది. పవన్‌కల్యాణ్‌పై నాలుగు రోజుల షూట్ మాత్రమే బ్యాలన్స్ ఉంది. అయితే.. ఆ నాలుగు రోజులకే ఆయన ఇన్నాళ్లూ టైమ్ కేటాయించలేకపోయారు.

అయితే.. ఎట్టకేలకు పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు' సెట్‌లోకి ఎంట్రీ ఇచ్చారని తెలుస్తున్నది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ షూట్‌తో చిత్రీకరణ మొత్తం పూర్తవుతుందట. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను కూడా పూర్తి చేసి త్వరలోనే సినిమాను విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నారు. చారిత్రక పాత్రలతో కూడిన ఫిక్షన్ కథతో ఈ సినిమా రూపొందుతోంది. గోల్కొండ నవాబు కులీ కుతుబ్‌షా, మొఘల్ సామ్రాజ్య చక్రవర్తి ఔరంగజేబు పాత్రలు కథలో కీలకం కానున్నాయట. ఇందులో పవన్‌కల్యాణ్ రాబిన్‌హుడ్ తరహా పాత్రలో కనిపిస్తారట.

ఈ సినిమా కథ కోహినూర్ వజ్రం చుట్టూ తిరుగుతుందని సమాచారం. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో బాబీ డియోల్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహీ, సునీల్ తదితరులు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి సంగీతం: ఎం.ఎం.కీరవాణి, కెమెరా: మనోజ్ పరమహంస, జ్ఞానశేఖర్, నిర్మాత: ఏ.దయాకర్‌రావు, సమర్పణ: ఏ.ఎం.రత్నం, నిర్మాణం: మెగా సూర్య ప్రొడక్షన్స్.

# పాక్ నటుడికి సపోర్ట్ చేసిన ప్రకాశ్ రాజ్.. తిట్టిపోస్తున్న నెటిజన్స్





జమ్మూకాశ్మీర్ లోని పహల్గాంలో నరమేధానికి పాల్పడిన పాకిస్తాన్ టెర్రరిస్టులకు తగిన రీతిలో బదులు చెప్పేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తుంది. పహల్గామ్ ఉగ్రదాడికి పాకిస్థాన్‌పై తప్పకుండా ప్రతీకారం తీర్చుకోవాలని దేశవ్యాప్తంగా గట్టి డిమాండ్ వినిపిస్తోంది. ఈ తరుణంలో భారత్‌పై దాడికి పాల్పడినవారికి తగిన రీతిలో బదులివ్వడానికి సైన్యంతో కలిసి పనిచేయడం తన బాధ్యత అంటూ రీసెంట్‌గా మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. దీంతో త్వరలోనే పాక్‌కి భారత్ గట్టి గుణపాఠం చెప్పనుందని ముచ్చటించుకుంటున్నారు. ఇక ఎప్పటికప్పుడు బీజేపీకి వ్యతిరేఖంగా మాట్లాడే ప్రకాశ్ రాజ్ కొన్ని సార్లు వివాదాస్పద కామెంట్స్ చేస్తూ విమర్శల బారిన పడుతుంటాడు. ఈక్రమంలోనే ఈ స్టార్ నటుడు పాకిస్తాన్ హీరోకి మద్దతుగా నిలవడం సంచలనంగా మారింది. పహల్గాం దాడి తర్వాత భారత ప్రభుత్వం పాకిస్తాన్ ను అన్ని రకాలుగా బాన్ చేసింది. ఎగుమతులు, దిగుమతులు ఆపేయడంతో పాటు, వారికి ఇండియా నుంచి రావల్సిన నీటిని కూడా ఆపేసింది. ఛానెల్స్, సోషల మీడియా, సినిమాలు ఇలా అన్నింటిని బ్యాన్ చేసింది. పాకిస్తానీయులని కూడా ఈ దేశం నుండి పంపేయాలని భారత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇక పాకీస్తాని నటుల సోషల్ మీడియాను బ్లాక్ చేయడం , వారి సినిమాలను బాలీవుడ్ లో రిలీజ్ అవ్వకుండా ఆపేయడం కూడా జరిగింది. ఈ క్రమంలో ప్రకాశ్ రాజ్.. పాక్ హీరో సినిమా రిలీజ్ ను అడ్డుకోవడంపై స్పందించారు. పాకిస్తాన్ నటుడు ఫవాద్ ఖాన్ హీరోగా నటించిన అబిర్ గులాల్ సినిమాను ఇండియాలో బ్యాన్ చేయడాన్ని ప్రకాశ్ రాజ్ తప్పు పట్టారు. పోర్నోగ్రఫీని తప్పించి ఏ సినిమాను ఇలా నిషేదించడం నాకు సరిగ్గా అనిపించడం లేదు. ముందు సినిమా రిలీజ్ చేస్తే ఆడియన్స్ పాక్ నటుల సినిమాలు చూస్తారా లేదా అనేది తెలుస్తుంది. రిలీజ్ చేసి ఆ ఫలితాన్ని వారికే వదిలేస్తే మంచిది అంటూ తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్య లు చేశారు ప్రకాశ్ రాజ్. ఆయన పాక్ నటులకి సపోర్ట్ ఇవ్వడాన్ని నెటిజన్స్ తీవ్రంగా తప్పు పడుతున్నారు. కాగా, పహల్గాం దాడి తరువాత వారి చర్యను ఖండిస్తూ ప్రకాశ్ రాజ్ సుదీర్ఘమైన నోట్ విడుదల చేశారు. ఇటువంటి పనులు మా దేశం చేయదు, దేశ పౌరులు అంతకన్నాచేయరు. మా మంచి తనాన్ని చేతగాని తనంగా భావించవద్దు అంటూ పాకిస్తాన్ కి స్వీట్ వార్నింగ్ ఇచ్చారు.

## జాతీయ అవార్డ్ దక్కించుకున్న దర్శకుడు తేజ.. శుభాకాంక్షలు తెలియజేస్తున్న అభిమానులు

దర్శకుడు తేజ ఒకప్పుడు తెలుగులో వైవిధ్యమైన సినిమాలు చేసి ప్రేక్షకులని ఎంతగా అలరించారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రత్యేకించి 'చిత్రం, నువ్వు నేను, జయం' చిత్రాలు తనను స్టార్ డైరెక్టర్‌ను చేశాయి. ఆ తర్వాత అదే మూసలో చిత్రాలు తీసి ఫ్లాపులు మూటగట్టుకున్నారు. చాలా ఏళ్ల తర్వాత రానా హీరోగా తెరకెక్కిన 'నేనే రాజు నేనే మంత్రి' మూవీతో హిట్ కొట్టిన తేజ ఆ తర్వాత రానా తమ్ముడు అభిరామ్‌ను హీరోగా పరిచయం చేస్తూ 'అహింస' చిత్రాన్ని రూపొందించాడు. ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర నిరాశపరిచింది. అయితే తేజ ఇప్పుడు హైదరాబాదుకు చెందిన ఏఐ స్టార్టప్ న్యూరానిక్స్‌తో కలిసి, ఇండియాలో మీడియా %ఒ% ఎంటర్‌టైన్‌మెంట్ రంగాన్ని రక్షించే పరిష్కారాలను అభివృద్ధి చేసి జాతీయ యాంటీ–పైరసీ చాలెంజ్ అవార్డును గెలుచుకున్నారు. అమీర్ ఖాన్ చేతుల మీదుగా తేజ ఈ అవార్డ్ అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..పైరసీ అనేది పెన సవాల్ కాగా, ఆన్‌లైన్‌లో కంటెంట్ వచ్చాక టేక్ డౌన్ చేయడం సరైనది కాదు. తొలి రోజు నుండే కంటెంట్ రక్షించుకోవాలి. అందుకోసమే మేము న్యూరానిక్స్ తో భాగస్వాములుగా మారాము అని తేజ తెలిపారు. వేవ్స్ 2025 ప్రదర్శనని నరేంద్ర మోదీ సందర్శించి మేడ్ ఇన్ ఇండియా ఫర్ ది వరల్డ్ విజన్‌లో భాగంగా మీడియో, కల్చర్ రంగాల్లో ఇంటెలిజెంట్ పరిష్కారాల అవసరాన్ని హైలైట్ చేసినట్టు తెలిపారు. పైరసీకి వ్యతిరేకంగా మోదీ గారి గట్టి ఆలోచనలు మనకు ఎంతో ప్రేరణను ఇస్తున్నాయి. ప్రభుత్వ మద్దతుతో ఇండస్ట్రీకి నిజమైన రక్షణ సాధ్యమవుతుంది అని తేజ స్పష్టం చేశారు.



# విశ్వంభరలో అవనిగా..

త్రిష కథానాయికగా మారి 23ఏండ్లు. స్టార్ హీరోయిన్‌గా ఇంకా సత్తా చాటుతూనే ఉన్నారు త్రిష. హీరోయిన్లలో ఇంతటి లాంగ్విటీ చాలా అరుదు. ఈ విషయంలో త్రిష నిజంగా గ్రేట్. అగ్ర కథానాయకుడు చిరంజీవి హీరోగా రూపొందుతోన్న ప్రతిష్ఠాత్మక పానిండియా చిత్రం 'విశ్వంభర'లో త్రిష కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఆదివారం త్రిష పుట్టిన రోజు. ఈ సందర్భంగా 'విశ్వంభర'లో తాను పోషిస్తున్న అవని పాత్రను పరిచయం చేస్తూ ఓ స్టిల్‌ని మేకర్స్ విడుదల చేశారు. రాజసం ఉట్టిపడేలా చీరకట్టులో మెరిసిపోతూ త్రిష ఈ స్టిల్‌లో కనిపించారు. ఈ సినిమాలో త్రిష పాత్ర చాలా కీలకంగా ఉంటుందని, చిరంజీవి కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమా రూపొందుతున్నదని, విజువల్ వండర్ ఎక్స్‌పీరియన్స్‌ని ఈ సినిమా అందించబోతున్నదని మేకర్స్ తెలిపారు. అశికా రంగనాథ్ మరో కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో కునాల్ కపూర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి కెమెరా: చోటా కె.నాయుడు, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, దర్శకత్వం: వశిష్ట, నిర్మాతలు: విక్రమ్, వంశీ, ప్రమోద్, నిర్మాణం: యూవి క్రియేషన్స్.

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem (Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.